# సూర్య

www.suryaa.com

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 07 డిసెంబర్ 2024 : పేజీలు 8


# ప్రతి పల్లెను అభివృద్ధి చేస్తాం

## తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు



వీరబల్లి ,మేజర్ న్యూస్ ప్రతి పల్లెను అభివృద్ధి చేయడమే ఎన్డిఏ కూటమి ప్రభుత్వం లక్ష్యమని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం వీరబల్లి మండలంలోని దిగువరాచపల్లి, వంగిమళ్ళ గ్రామ పంచాయతీలలో రూ.25 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన బీజేపీ, జనసేన నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రాజు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో రాజంపేట నియోజకవర్గంలోని ప్రతి పల్లెలో మౌలిక వసతులు కల్పించి ఆదర్శవంత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తా మన్నారు. గత వైసిపి ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేయకుండా గాలికి వదిలేసి ప్రజలను అధోగతిపాలు చేసిందంటూ ఆరోపించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడగానే పల్లె పండుగ పేరుతో గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సహకారంతో రాజంపేట నియోజక వర్గాన్ని అభివృద్ధి బాటలో పయనించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు భానుగోపాల్ రాజు, టిడిపి సీనియర్ నాయకులు రెడ్డప్ప రెడ్డి, ఎంపీడీవో యస్.నూర్జహాన్, ఏఈలు నాగూర్ మీరా, ఇర్ఫాన్, సొసైటీ ప్రెసిడెంట్ రామ్మోహన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సురేంద్ర, గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రసాద్ రాజు, చిన్నమల్లయ్య యాదవ్, వార్డు మెంబర్లు సలీం, రామాంజులు, రఫీ, టిడిపి నాయకులు శ్రీధర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, నాగసుబ్బయ్య నాయుడు, మహిళా అధ్యక్షురాలు నాగసుబ్బమ్మ, శంకర్ రెడ్డి, నాగభూష ణం యాదవ్, బీజేపీ మండల కన్వీనర్ నరేంద్ర, జనసేన నాయకులు వెంకటేష్, ఛాన్ బాష, సుబ్బరాయుడు, భాషు, వెంకటరమణ, మాజీసర్పంచ్‌లు రఫీ, వెంకట్రామరాజు, భాస్కర్ రాజు, రమేష్ బాబు, నందకుమార్‌నాయుడు, ఈశ్వర్ రెడ్డి, ధర్మారెడ్డి, సిద్దిరాజు, నాగప్పనాయుడు, సాయి పాల్గొన్నారు.



# రాయచోటిలో ఉద్రిక్తత

## జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేసిన అయ్యప్పలు
## మోహరించిన భారీ పోలీసు బలగాలు ...ఠాణా ప్రాంతాన్ని పరిశీలించిన ఎస్పీ
## హిందూ, ముస్లిములు సోదరభావంతో ఉండాలి : మంత్రి మండిపల్లి





రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా రాయచోటిలో శుక్రవారం ఉద్రిక్తత నెలకొంది. గురువారం రాత్రి పట్ట ణంలో అయ్యప్ప గ్రామోత్సవం నిర్వహించారు. ఈ గ్రామోత్సవం ఎస్.ఎన్ కాలనీ నుంచి ప్రారంభమై ఠాణా సర్కిల్ దగ్గరకు వచ్చే సరిగా ఒక్క సారిగా అయ్యప్ప భక్తులు జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. అదే సమయంలో ఠాణా సమీపంలో ఉన్న మసీదుల్లో ముస్లీం సోద రులు ప్రార్ధనలు చేస్తున్నారు. అనంతరం ముస్లీం సోదరులు అయ్యప్ప స్వామి భక్తుల మధ్య అశాంతి వాతావరణం నెలకొని చివరకు ఠాణా సమీపంలో భారీ ఎత్తున ముస్లీం సోదరులు గూమి కూడినారు. ఈ క్రమంలో అయ్యప్ప స్వామి భక్తులకు చెందిన ఒక వ్యాను అటుగా వెళ్ల డంతో ఆ వ్యాను అద్దాలు ఎవ్వరో పగులగొట్టినారు. అర్ధరాత్రి వరకు ఠానా సమీపంలో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ఎప్పుడు ఎమి జరుగుతుందోనని ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. డిఎస్పీ కృష్ణమోహన్ అందరికి సర్దిచెప్పి శాంతింపచేశారు. ఇది గురువారం రాత్రి జరిగిన సంఘటన. శుక్రవారం ఉదయం ఎస్.ఎన్ కాలనీలోని ఉమా మమేశ్వర స్వామి దేవాలయం సమీపంలో అయ్యప్ప స్వామి భక్తులు సమావేశం అయి అయ్యప్ప స్వామి భక్తుల వాహనం అద్దాలు పగులగొట్టడంపై నిరసన తెలియజేసేందుకు ర్యాలీగా బయలుదేరారు. ఈ ర్యాలీని పోలీసులు అడ్డుకున్నారు. అయినప్పటికీ అయ్యప్ప స్వామి భక్తులు పోలీసులను తోసుకుంటూ ముందుకు సాగారు. జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. అయ్యప్ప స్వామి భక్తులు బంగ్లా సమీపంలోకి చేరుకున్నారు. ముందస్తుగా పోలీసులు బంగ్లా సమీపంలో భారీకేడ్లు ఏర్పాటు చేసి రోప్‌వే పార్టీని ఏర్పాటు చేశారు. అక్కడే కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అడిషన్ 4లో

# కార్యకర్తలే మా బలం...అండ

## రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహ రెడ్డి, శాసనసభ్యులు కృష్ణ చైతన్య రెడ్డి





కమలాపురం, మేజర్‌న్యూస్ : కార్యకర్తల అభిరుద్దే మా లక్ష్యం మాకు అండగా ఉన్న ప్రతి ఒక్కరికి మేము అండగ ఉంటామని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, కమలాపురం శాసన సభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు, గురువారం కమలాపురం లోని టిడిపి కార్యాలయ ఆవరణంలో నియోజకవర్గ స్థాయి టిడిపి, జనసేన, బిజెపి కూటమి పార్టీ నేతల విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డులు పాల్గొన్నారు, ముందుగా టిడిపి సీనియర్ నాయకుడు తిమ్మారెడ్డి మృతికి మృతి చెందిన టిడిపి కార్యకర్తల ఆత్మకు శాంతి కలగాలని సంతాపం తెలిపారు, ఎమ్మెల్యే పుత్తా కృష్ణ కృష్ణరెడ్డి మాట్లాడుతూ టిడిపి కార్యకర్తలు మా అభిమానుల కళ 20 సంవత్స రాల తర్వాత నెరవేరిందని మీ అందరి పట్టుదల కృషి శ్రమతో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే గా గెలిచానని మీకందరికీ రుణపడి ఉంటానని 5లో

# గండి కొవ్వూరు మాజీ ఎంపీటీసీ హత్య

## పాత కక్షల కారణంగానే తన భర్తను ఇనుపరాడ్లతో కొట్టి చంపారన్న భార్య



చక్రాయపేట, మేజర్ న్యూస్: మండల పరిధిలోని గండి కోవూరు గ్రామంలో ఒక్కసారిగా హత్య ఘటన కలకలం రేపింది. ప్రశాంతంగా ఉన్న ఫ్యాక్షన్ గ్రామం గండికోవూరులో తాజా హత్య ఘటనతో గ్రామస్తులు ఉలిక్కి పడ్డారు. గండికోవూరు హరిజన వాడకు చెందిన దండు యోగాంజ నేయులు (38)పై నల్ల కదిరిగాళ్ళ నాగార్జున తలపై ఇనుపరాడ్లతో కొట్టడంతో మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్ళగా కొన్ని ఏళ్లుగా ఇరువురి మధ్య పాత కక్షలు కొనసాగుతున్నాయి. నాగార్జున ఇంటి వెనకవైపు మురికి నీరు ప్రవహిస్తుందని దండు యోగాంజనేయులు ఉద్దేశ పూర్వకంగా మురికి నీరును తమ ఇంటి వెనకవైపు వెళ్లే విధంగా చేశాడని కారణంతో మనసులో పెట్టుకొని తన భర్త పై దాడి చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫ్యాక్షన్ గ్రామంగా పిలవబడే గండికోవూరులో తాజాగా జరిగిన హత్య ప్రకంపనలు రేపుతుంది. యోగాంజనేయులు మృతితో కుటుంబ పెద్దదిక్కు దూరం కావడంతో వారి కుటుం బ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఏ ఎస్సై నాగరాజు తెలిపారు.

# రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

## అంబేద్కర్‌కు ఘన నివాళులర్పించిన వైసీపీ శ్రేణులు



పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందులలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో జరిగిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వైఎస్ మదన్ మోహన్ రెడ్డి, వైఎస్సార్సీపీ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాతకు విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లౌకిక రాజ్య స్థాపనే లక్ష్యంగా బడుగు, బలహీన వర్గాల ప్రజలకు రాజ్యాంగ బద్దంగా హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్ కే దక్కిందన్నారు. భారత జాతిని జాగృత పరిచిన ఆదర్శమూర్తి, మహోన్నత వ్యక్తి అని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, న్యాయశాస్త్ర నిపుణుడు, ఆర్థిక వేత్త, సామాజిక శాస్త్రజ్ఞుడు, చరిత్ర కారుడు, రాజనీతి కోవిదుడుగా అంబేద్కర్ పేరు ప్రఖ్యాతులు పొందారన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి,వారి ఆశయ సాధనకు కృషి చేసినప్పుడే వారికి నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నెల రోజుల భూ సమస్యలు పరిష్కారం

## జిల్లా జాయింట్ కలెక్టర్ : అతిథి సింగ్

చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్, నెలరోజుల్లోపు భూ సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చూస్తామన్నారు జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్, శుక్రవారం నాడు స్థానిక మండల పరిధిలోని టి రామచంద్రపురం రెవిన్యూ గ్రామానికి సంబంధించి నరసరామయ్యగారి పల్లె అంగన్వాడి పాఠశాల ప్రాంగణం నందు మండల తాసిల్దార్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు కడప జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ మరియు రెవిన్యూ డివిజన్ అధికారి జాన్ ఇర్విన్ పాల్గొన్నారు,సందర్భంగా వారు మాట్లాడుతూ రెవిన్యూ సదస్సుల యొక్క ముఖ్య ప్రాముఖ్యతను రైతులకు వివరించి, ఏవైనా భూ సమస్యలు ఉంటే ఈ సదస్సుల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని వారు సూచించారు,అనంతరం రైతుల నుండి భూ సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించారు,ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ నాగేశ్వరరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆదిరాజు, మండల సర్వేయర్ నాగభూషణం రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ యూనస్ భాష, మరియు తదితరులు పాల్గొన్నారు.

# బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించిన అధికారులు



చెన్నూరు, మేజర్‌న్యూస్ : చెన్నూరు లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు,సీఐ పురుషోత్తం రాజు, పంచాయతీరాజ్ ఏఈ మల్లికార్జున రావు లు శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా వారు పలు రికార్డులు పరిశీలించారు.అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మధ్యాహ్నం భోజన మెనూ అమలు తీరు గురించి అరా తిశారు.అనంతరం విద్యార్థుల తో కలిసి భోజనం తిన్నారు.

# ఘనంగా మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డ్ నెంబర్ డా : కళ్యాణ్ చక్రవర్తి జన్మదిన వేడుకలు




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్ళ పట్టణంలోని శ్రీ దత్త సాయి జూనియర్ కాలేజ్‌లో అభిమానుల మధ్యలో ఘనంగా మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డ్ మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పుట్టినరోజు వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని పలువురు ప్రముఖులు మాట్లాడుతూ తన తండ్రి డాక్టర్ ప్రసాద్ వారసత్వాన్ని పుచ్చుకొని తన దైన శైలిలో అటు వైద్య రంగంలో, రాజకీయరంగంలోను రానిస్తున్నారని పేర్కొన్నారు. డాక్టర్ ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ పుట్టిన ఊరికి సేవా చేయాలనే ఉద్దేశంతో తన తండ్రి మరణాంతరం ఇక్కడే స్థిర పడ్డానని చెప్పారు. ఇప్పుడు నేను ఈ హెూదాలో ఉండడానికి కారణం ఈ చుట్టూ వున్న ప్రజలే కారణం అన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా అభిమానుల మధ్యలో డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఆయన సతీమణి డాక్టర్ మృదుల కేక్ కట్ చేసి అభిమానులకు విందు ఏర్పాటు చేయడం జరిగింది. అభిమానులు ఆయనను ఘనంగా శాలువా పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీలు సి.బాషా, చెన్ను రాజశేఖర్, టేకురుపేట సర్పంచ్ రమణ రెడ్డి, రాయల సేవా సమితి సభ్యులు, ఉపాధ్యాయులు, డాక్టర్ బాల కృష్ణారెడ్డి, డాక్టర్ రమణరెడ్డి, డాక్టర్ జయరాములు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దొండ్ల వాగు గ్రామంలో రెవెన్యూ సదస్సు



లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలం లోని దొండ్లవాగు గ్రామంలో శుక్రవారం జరిగిన రెవిన్యూ సదస్సులో లింగాల మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ రెవెన్యూ సదస్సులో రెవిన్యూ సమస్యల గురించి రైతులకు ఏమైనా ఉన్న మీరు అర్జీ రూపంలో ఇక్కడ ఇవ్వచ్చుని ఆయన అన్నారు. తాసిల్దార్ ఈశ్వరయ్య మాట్లాడుతూ ఈ రెవెన్యూ సదస్సులో దొండ్ల వాగు గ్రామం నుండి నాలుగు అర్జీలు వచ్చాయని ఆయన అన్నారు. ఆన్లైన్లో పేరు నమోదు చేయాలని మూడు అర్జీలు,ఒకటి వన్ బి కావాలని అర్జీ వచ్చాయని అన్నారు. ఇలాంటి సమస్యలు ఏమున్నా మాకు అర్జీ రూపంలో ఇస్తే వాటిని చూసి పరిష్కరించేలా చేస్తామనిఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నరేంద్ర రెగ్యులర్, డి టి,రీ సర్వే డిటి,రమణారెడ్డి, సర్వేరు పార్వతి, వీఆర్వో భాస్కర్, తదితర వీఆర్వోలు, రెగ్యులర్ సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ సృష్టికర్తకి ఘనంగా నివాళులు..!

## ఎమ్మెల్యే డాక్టర్ సుధా



బద్వేల్, మేజర్‌న్యూస్: రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా నెల్లూరు రోడ్ లోని ఆయన విగ్ర హానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సుధా మాట్లాడుతూఈ రోజు భారత రాజ్యాంగ పిత డా. బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతినీ వాడవాడలా ఘనంగా నిర్వహించాలన్నారు. మన రాజ్యాంగ సంగసంస్కర్త డా.బి. ఆర్.అంబేద్కర్ గారు అని మన భారత రాజ్యాంగం అన్ని రాజ్యాంగలో కల్ల అతి పెద్ద రాజ్యాంగం అని తెలపడం జరిగింది.అదే విధంగా అంబేద్కర్ పేద, బడుగు, బలహీన, అణగారిన వర్గాల వారి కోసం పోరాడారు అని అదే విధంగా ఆయన గొప్ప మానవతా వాది అని అన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ గారి ఆశ యాలు కోసం కృషి చేయడం పట్ల ఆయన ఆత్మకి శాంతి చేకూరుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షులు సుందర రామిరెడ్డి, రాష్ట్ర పార్టీ సగర విభాగం అధ్యక్షులు బంగారు శీనయ్య,జిల్లా కార్యదర్శి యద్దా రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ సాయికృష్ణ తదితర పార్టీ నాయకులు పాల్గొని ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

# రాజ్యాంగ పరిరక్షణ ప్రతి భారతీయుని కర్తవ్యం...

## కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ వెంకటరమణ



ఖాజీపేట మేజర్‌న్యూస్:ఖాజీపేట మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వర్గీయ అంబేద్కర్ 68 వ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ గున్నంపాటి వెంకటరమణ మాట్లాడుతూ స్వయం కృషి, స్వీయ ప్రతిభకు అంబేద్కర్ నిలువెత్తు నిదర్శన మన్నారు . కుల వ్యవస్థ నిర్మూలన కోసం జీవితాంతం కృషి చేశారన్నారు.తాను స్వయంగా శారదా కబీర్ అనే బ్రాహ్మణ స్త్రీని రెండవ వివాహం చేసుకొని కులాంతర వివాహాలను ప్రోత్సహించారని అన్నారు. అంబేద్కర్ అందరి వాడు.కానీ కొందరు ఆయనను కొందరి వాడుగా చిత్రీకరించి ఆయన ప్రతిష్టను తగ్గించడం శోచనీయమని విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భాష, తదితరులున్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలి : ఎంపీడీవో

చింతకొమ్మదిన్నె : మేజర్ న్యూస్,పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలని పేర్కొన్నారు మండలప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కుళాయి బాబు, శనివారం నాడు జరగబోవు మెగా పేరెంట్స్ టీచర్ సమావేశంలో భాగంగా శుక్రవారం ఎంపీడీవో ఆఫీస్ సమావేశ భవనం నందు మండల స్పెషల్ ఆఫీసర్ చాంద్ భాషా, మండల విద్యాశాఖ అధికారి రమాదేవి తో కలసిసమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెగా పేరెంట్స్ మీటింగ్ లో పాఠశాల అభివృద్ధికి,స్కూల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెంచేందుకు కృషి చేయాలని వారు పేర్కొన్నారు, అదేవిధంగా పిల్లల తల్లిదండ్రుల అభిప్రాయాలు తెలుసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.

VIKAS COLLEGE OF EDUCATION (B.Ed.,)
Pabbapuram Village, C.K.Dinne Mandal. Kadapa.
Contact No.: 8247202112

**B.Ed. Admission Notification Spot Admissions & Management Quota EDCET Code:VCEP**

Applications are invited for Spot Admission and Management Quota Admissions in B.Ed Course. Candidates having Degree with 50% for OC and 45% for BC, SC and ST/PH with qualified EDCET or without qualified EDCET. Eligible Candidatesmay attend on or before 16.12.2024 for Spot Admi ssions and Management Quota admissions with all original Certificates.

PRINCIPAL

# మదనపల్లి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ బాధ్యతలు స్వీకరించిన గాయత్రి



ములకలచెరువు,మేజర్ న్యూస్ : ములకలచెరువు ఎస్సైగా పని చేసిన గాయత్రి రెగ్యులర్ ట్రాన్స్ఫర్ మీద మదనపల్లి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ నందు బాధ్యతలు చేపట్టారు. మదనపల్లి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ నందు బాధ్యతలు చేపట్టిన గాయత్రీ ని మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు. కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు, తంబళ్లపల్లి తెలుగు యువత అధ్యక్షుడు పి శ్రీనాథ్ రెడ్డి, టిడిపి కురబలకోట గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి భాస్కర్, దెయ్యాల శ్రీనివాసులు, డి మల్లికార్జున రెడ్డి, నారాయణ, టిఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# గొల్లపల్లిలో రెవెన్యూ సదస్సు



ఒంటిమిట్ట మేజర్ న్యూస్ గ్రామాల్లోని రెవెన్యూ సమస్యలు సత్వరమే పరిష్కారమయ్యేందుకు ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో మొదటి రోజు శుక్రవారం ఒంటిమిట్ట మండలం గొల్లపల్లి గ్రామంలో మండల రెవెన్యూ అధికా రులు రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఒంటిమిట్ట తాసిల్దార్ రమణమ్మ నేతృత్వంలో రెవెన్యూ అధికారులు నిర్వహించడం జరిగింది. ఈ రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో గ్రామానికి చెందిన గ్రామస్తులు పాల్గొని రెవెన్యూ పరంగా తమ సమస్యలను అధికారులకు తెలియజేశారు. ఈ సమా వేశంలో తాసిల్దార్ రమణమ్మ గ్రామస్తులతో మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చినట్లైతే సత్వరమే కేవలం 45 రోజుల్లోనే ఆ సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఒంటిమిట్ట డిప్యూటీ తాసిల్దార్ అంజన గౌరీ, ఎంపీడీవో, మండల స్థాయి అధికారులు, మండల టిడిపి అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, ఈశ్వరయ్య, రైతులు పాల్గొన్నారు.

# అణగారిని వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అంబేడ్కర్



పీలేరు మేజర్ న్యూస్ డాక్టర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా పీలేరు నియోజకవర్గ గండికోట వెంకటేష్ ఆధ్వర్యంలో పీలేరు పట్టణం అంబేద్కర్ సర్కిల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిమకు పూలమాలలు వేసి భారతదేశానికి ఆయన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత దేశ తొలి న్యాయ శాఖ మంత్రి, భారత రత్న గ్రహీత సమానత్వానికి ప్రతీకగా సమాజ మార్గదర్శిగా నిలిచారని, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటు పడిన మహా మేధావి అని, జీవితాంతం అట్ట డుగు వర్గాల హక్కుల పరిరక్షణకు కృషి చేశారనిఅని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో యువసేన నాయకులు వంగళ్ల రాజేష్, గండికోట రెడ్డి కుమార్, నరసింహ, రాము పాల్గొన్నారు.

## సాదువారిపల్లెలో ఘనంగా పేరంటాలమ్మ ఉత్సవాలు



పుల్లంపేట, మేజర్న్యూస్ పుల్లంపేట మండలం సాదువారిపల్లిలో పేరంటాలమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. 17 సంవత్సరాలుగా గ్రామస్తులు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ మొదటి వారంలో ఉత్సవాలు జరుగుతాయనీ, హర్ష వర్ధన నారాయణస్వామి రావి చెట్టు, వేప చెట్టు కళ్యాణం నిర్వహిస్తారనీ సాదువారిపల్లి గ్రామస్తులు తెలియజేశారు.

# బిజెపి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



రాజంపేట, మేజర్న్యూస్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా రాజంపేటలోని బైపాస్ రోడ్డు నందు గల అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇంచార్జ్ కర్నూలు ఎన్నికల అధికారి పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ "సామాజిక సమరసత" ఇది మా నినాదం కాదు మా "నిబద్ధత"అని, భారత స్వాతంత్ర్య సమర యోధుడు దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత, ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు. బడుగు బలహీన వర్గాల సముద్ధరణకు ఆజన్మాంతం పాటుపడిన డాక్టర్ అంబేద్కర్ ఎంతో మందికి ఆదర్శప్రాయుడు. భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన తరతరాలకు గుర్తుండిపోయే సేవలను దేశానికి అందించారు. కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టీ హరి ప్రసాద్ పట్టణ ప్రధాన కార్యదర్శి వివి రమణ బిజెపి రైల్వే కోడూరు అసెంబ్లీ కోకన్వీనర్ గాదెల శ్రీనివాసులు బీజేవైఎం మండల అధ్యక్షులు పత్తిపాటి నవీన్ కుమార్ బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి పాపయ్య బిజెపి పార్లమెంట్ నాయకులు తోట నగేష్ బిజెపి పట్టణ కార్యదర్శి సుబ్రహ్మణ్యం నాయుడు బిజెపి నాయకులు సి.వి రమేష్ స్.వి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సు

## సదస్సులో జాయింట్ కలెక్టర్



నందలూరు మేజర్ న్యూస్:నందలూరు మండలం పాటూరు గ్రామ పంచాయతీలో శుక్రవారం కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించిన రెవెన్యూ సదస్సు కు మండల తహసిల్దార్ అమర్నాథ్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంనకు అన్నమయ్య జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో ప్రజలకు చేరువగా రెవెన్యూ అధికారులు వారి గ్రామాలకు వచ్చి ఏవైనా భూ తగాదాలు, ఇంటి స్థలాలు , గ్రామ కంటాల సమస్యలు, అసైన్మెంట్ భూ సమస్యలు వంటి వాటిపై ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మీ గ్రామంలోనే పరిష్కరించ బడుతాయి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం డిసెంబర్ నెల మొత్తం ఉంటుందని గ్రామాల వారీగా ఈ సదస్సు నిర్వహించబడుతుంది జాయింట్ కలెక్టర్ అన్నా రు. తహసిల్దార్ మండలం లో వచ్చే సమస్యలను పరిశీలించి వెంటనే మాకు పంపిన మా ద్వారా పరిష్కరించేందుకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల తాహసిల్దార్ అమ ర్నాథ్, మండల సర్వేయర్ ప్రభాకర్, పాటూరు సర్పంచ్, గ్రామ సర్వేయర్లు చంద్రబాబు, సాయి హేమ, విఆర్ఓలు, సచివాలయం సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## ప్రశాంతం ముగిసిన రైల్వే సంఘాల ఎన్నికలు



నందలూరు మేజర్ న్యూస్: నందలూరు రైల్వే కేంద్రంలో రెండు రోజుల నుండి జరిగిన రైల్వే సం ఘాల గుర్తింపు ఎన్నికలు శుక్రవారం సాయం కాలంతో ముగిశాయి. సంఘాల నాయకులు తమ ఓటును వినియోగించు కోవ డం జరిగింది. నందలూరు సివిల్ ఎస్సై వెంకటేశ్వర్లు ఏఎస్ఐ శంకర్ నాయక్ మజ్దూర్ యూనియన్ నాయకులు ఎంప్లాయిస్ సంఘ్ నాయకులను కలిసి ఎన్నికల సమయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఓటు హక్కు వినియోగించుకున్నందుకు వారి ఇరువురిని అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నందలూరులో ఏ ఎన్నికలైనా ఎటువంటి అలజడి లేకుండా జరగడం మంచి పరిణామం అన్నారు. కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు, సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ నాయకులు, పోలీసులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారికి మరమ్మత్తులు



రాజంపేట, మేజర్ న్యూస్ జాతీయ రహదారి అధికారుల నిర్లక్ష్యం రహదారులు గుంతలమయం కావ డం ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్న కారణంగా రాజంపేటలోని కడప తిరుపతి జాతీయ రహదారి పూర్తిగా గుంతలమయం అయిందని బోయినపల్లి అన్నమయ్య విగ్రహం దగ్గర మోకాటలోతు గుంతలు ఉన్న జాతీయ రహదారి అధికారులు పట్టించుకోకపోవడం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ ఎంతో మంది గుంతలో పడి కాళ్లు చేతులు విరిగిన అధికారులు స్పందించక పోవడంతో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆ గుంతలను మట్టితో నింపి జెసిబి యంత్ర సహాయంతో పూర్తిగా మరమ్మత్తులు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్నాయుడు మాట్లాడుతూ జాతీయ రహదారి ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటేశ్వర్లు ఇతర అధికార సిబ్బంది వెంటనే స్పందించి ఈ రహదారులు మొత్తం మరమ్మత్తు చేయాలని ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, వాహనాలు గొంతులో పడినప్పుడు రిపేరు అధిక ఖర్చులు అవుతున్నాయని, చిన్న వాహనాల్లో వెళ్లేవారు గొంతులో పడి కాళ్లు చేతులు ఇరగ కొట్టుకుంటు న్నా రని వీటన్నిటి దృష్టిలో పెట్టుకొని వెంటనే పూర్తి చేయాలని బిజెపి డిమాండ్ చేస్తుందన్నారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.హరిప్రసాద్ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి పాపయ్య బీజేవైఎం మండల అధ్యక్షులు నవీన్ కుమార్ రైల్వే కోడూరు అసెంబ్లీ కోకన్వీనర్ శ్రీనివాసులు పార్లమెంటు నాయకులు నగేష్ వివిరమణ సుబ్రహ్మణ్యం నాయుడు పాల్గొన్నారు.

## విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి



కురబలకోట,మేజర్ న్యూస్ : మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు ఇండ స్ట్రీ ఇనిస్టిట్యూట్ ఇంటరాక్షన్ సెల్ (ఐఐఐసీ) వారు (వి.డి.టి ఈడియు తంత్ర ప్రైవేట్ లిమిటెడ్), బెంగళూరు వారి పరస్పర సహకారంతో శుక్రవారం "అగ్మెంటెడ్ రియాలిటీ వర్చ్యువల్ రియాలిటీ" అనే అంశంపై ఒక్కరోజు హాండ్స్ ఆన్ ట్రైనింగ్ ప్రోగ్రాం ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా బెంగళూరుకు చెందిన వేణు శ్రీనివాస్ డైరెక్టర్,దీపక్ కుమార్,డైరెక్టర్ వినోద్, ఇన్స్ట్రక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వేణు శ్రీనివాస్ మాట్లాడుతూ అగ్మెంటెడ్ రియాలిటీ అనేది ఒక భౌతిక,వాస్తవ ప్రపంచ పర్యావరణ వీక్షణ సాంకేతికత. దీని అంశా లు ధ్వని, వీడియో,గ్రాఫిక్స్ లేదా జిపిఎస్ డేటా వంటి కంప్యూటర్ - జెనరేటెడ్ సెన్సారి ఇన్పుట్ ద్వారా అభి వృద్ధి చేయబడతాయి. మనిషి చూసే దృశ్యాన్ని వేరే దృష్టికోణంలో చూడగలిగే అవకాశాన్ని ఇది మనకి అందిస్తుంది. దీనికి భిన్నంగా,వర్చ్యువల్ రియాలిటీ సాంకేతికతో మనిషి చూసే వాస్తవ దృశ్యాన్ని పూర్తిగా కంప్యూటర్ ద్వారా కల్పిత దృశ్యంతో భర్తీ చేస్తుంది. ఇలాంటి సాంకేతి కత ద్వారా విద్యార్థులలో గ్రాఫిక్స్ నందు నైపుణ్యాన్ని పెంపొందిచుకోవడంలో సహకరిస్తాయన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి యువరాజ్, ఈవెంట్ కోఆర్డినేటర్ డాక్టర్స్వప్నిల్ జైస్వాల్,కో-ఆర్డినేటర్ డాక్టర్ వి.నవీన్, వివిధ విభాగాలకు చెందిన అధ్యాపకులు 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చూపినమార్గంలో పయనిద్దాం

## - ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా



మదనపల్లెటౌన్, మేజర్ న్యూస్ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మదనపల్లి పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద మాల మహానాడు రాష్ట్ర నేత యమలా సుదర్శనం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం దిగువ కమ్మపల్లి వద్ద బహుజన సేన ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపినమార్గంలో నడిచి ఆయన ఆశయాలను కొనసా గించాలని, కార్యక్రమంలో టౌన్బ్యాంక్ విద్యాసాగర్, సుధాకర్, సుదర్శనం, మనోహర్, మోహన, చందు, రూపక్, కృష్ణ, జెసిబి వేణు, మంజునాథ్, రెడ్డి, లక్ష్మన్న, చలపతి శివానందనాయక్, రాయలబాబు రాజేంద్రప్రసాద్, జి.వి.నాయుడు, నందిని, నరసింహులు, విజయ్, యుగంధర్ పాల్గొన్నారు..

# నియోజవర్గ సమస్యలు మంత్రి నారా లోకేష్ దృష్టికి



నందలూరు మేజర్ న్యూస్: రాజంపేట నియోజకవర్గ అభివృద్ధి రాజకీయ సమస్యలను మంత్రి నారా లోకేష్ బాబు దృష్టికి తీసుకు పోయిన తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి. మంత్రి నారా లోకేష్‌ని అమరావతిలోని ఉండవల్లి ఆయన స్వగృహంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాజంపేట నియోజక వర్గంలోని పలుఅభివృద్ధి రాజకీయ సమస్యలను మేడా విజయ శేఖర్ రెడ్డి మంత్రి నారా లోకేష్‌కి తెలియజేశారు. దానికి లోకేష్ సానుకూలంగా స్పం దించి తప్పకుండా సమస్యలన్నీ తీరుస్తామని హామీ ఇచ్చారు. నారాలోకేష్ స్పం దిస్తూ మీరు నిరంతరం ప్రజల్లో తిరిగి పార్టీని మరింత ముందుకు తీసుకు పోవాలని మేడా విజయశేఖర్ రెడ్డికి సూచించారు. భేటీలో లేబాక గ్రామ సర్పంచ్ లంకయ్య గారి నరసయ్య, టంగుటూరి ఎంపిటిసి భువనబోయిన పెంచలయ్య పాల్గొన్నారు.

# స్కౌట్ మాస్టర్లు రోల్ మోడల్‌గా ఉండాలి

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ : స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు రోల్ మోడల్‌గా ఉండి విద్యార్థులలో క్రమశిక్షణ, దేశభక్తిని పెంపొందించడానికి కృషి చేయాలని మంత్రి మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొ న్నారు. శుక్రవారం మధ్యాహ్నం గాలివీడు మార్గంలోని అర్చన కళాశాలలో స్కౌట్ మాస్టర్ లకు, గైడ్ కెప్టెన్‌ల ఏడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం ద్వారా ప్రపంచ స్థాయి పౌరులుగా తీర్చిదిద్దేందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. స్కౌట్ లో చేరడం ద్వారా విద్యార్థి దశ నుండే తల్లిదండ్రులతో, గురువులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించడానికి అవకాశం ఏర్పడు తుందన్నారు. స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు సేవాభావం కలిగి క్రమశిక్షణతో పనిచేయాలన్నారు. నూతనంగా ఏర్పడిన అన్నమయ్య జిల్లాలో స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా ప్రధాన కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు అవసర మైన స్థలాన్ని సమకూర్చేందుకు, భవనాల నిర్మాణానికి కృషి చేయాలని స్కౌట్ అధికారులు మంత్రికి విన్నవించారు. హార్సిలీహిల్స్ లో స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రాంతీయ శిక్షణా కేంద్రంనందు ప్రస్తుతం ఉన్న భవనాలు కూలిపోయే దశలో ఉన్నందున నూతన భవనాల నిర్మాణానికి, సుందరీకరణకు అవసరమైన నిధులు మంజూరు చేయించాలని స్కౌట్ అధికారులు మంత్రికి వినతి పత్రం అంద జేశారు. ఇందుకోసం అవసరమైన నివేదిక తయారుచేసి ప్రభుత్వం దృష్టికి తీసు కెళ్లి జిల్లాలో స్కౌట్‌అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలను అందజేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

**గౌరవ వేతనం కోసం వినతి** పాఠశాలల్లో స్కౌట్స్ అండ్ గైడ్ యూనిట్ లను



నడుపుతున్న కబ్ మాస్టర్లకు, ఫ్లాక్ లీడర్లకు, స్కౌట్ మాస్టర్ లకు, గైడ్ కెప్టెన్లకు కనీసం 3,000 రూపాయలు గౌరవ వేతనం మంజూరుకు చొరవ చూపాలని మంత్రికి విన్నవించారు. కొత్త జిల్లాలలో స్కౌట్ కార్యక్రమాలను పర్యవేక్షిం చడానికి నూతనంగా అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్లను నియమిం చాలని, తద్వారా స్కౌట్ అభివృద్ధి చెందుతుందని మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో అర్చన విద్యాసంస్థల కరస్పాండెంట్ పాపిరెడ్డి మదన్ మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ మౌలాలి, జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి, జిల్లా ట్రెజరర్ మార్ల ఓబుల్ రెడ్డి, స్కౌట్ అధికారులు, వివిధ మండలాల నుండి శిక్షణకు వచ్చిన స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కి నివాళులర్పించిన ముక్కా రూపానంద రెడ్డి



రైల్వేకోడూరు,మేజర్ న్యూస్ భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా టిడిపి ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి, ప్రభుత్వ విప్, శాసనసభ్యులు అరవ శ్రీధర్ , యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి లు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక విప్లవ దార్శనికుడు, భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబే ద్కర్ కి నివాళులర్పించడం మన ధర్మం అని, ఆయన స్ఫూర్తి ఎల్లవేళలా సమాజానికి మార్గదర్శకంగా నిలిచేందుకు విజయవాడలోని స్వరాజ్ మైదానంలో ప్రపంచంలోనే ఎత్తైన అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, ఆయన జీవితం అందరికీ ఆదర్శనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ నిర్వ హిం చడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శు క్రవారం మంత్రి తమ క్యాం పు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నా రన్నారు. దీంతో ప్రజా దర్బార్ కార్య క్రమం ద్వారా ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు న్యాయం చేయడం జరుగు తుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏ ఒక్కరు కూడా సమస్యలతో బాధ పడకూడదనే ఉద్దేశంతో ప్రజాదర్బార్ కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత నిస్తున్నా మన్నారు. జిల్లా నలుమూలల నుంచి బాధితులు హాజరై మంత్రికి అర్జీలు సమర్పించారు.

# బీసీల పక్షపాతి ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే షాజహాన్ బాషా బీసీల పక్షపాతి నియోజకవర్గం బీసీ నాయకులు,కురబ సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లె రెడ్డి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని నీరుగట్టు వారి పల్లి, టమోటో మార్కెట్ వద్ద జ్యోతిరావు పూలే విగ్రహం సుందరీకరణ పనుల కోసం రూ.5 లక్షలు నిధులను మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే జహాను అభినం దిస్తూ నేడు ఉదయం 11.30 గంటలకు స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలుగుదేశం బీసీ విభాగం నాయకులు,పార్టీ నాయకులు, ప్రజాప్రతి నిధులు, అభిమానులు కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# అంబేద్కర్‌కి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



రైల్వేకోడూరు, మేజర్ న్యూస్ కోడూరుటౌన్‌లో భారత రాజ్యాంగ నిర్మాణ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కోడూరు మాజీ శాసన సభ్యులు రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కొరముట్ల శ్రీని వాసులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న కోడూ రు మండల ప్రజా పరిషత్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, కోడూరు సర్పంచ్ శివయ్య,పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిహెచ్ రమేష్ బాబు ,రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి నాగేంద్ర ,కోడూరు జెడ్పిటిసి రత్నమ్మ ,మాజీ జెడ్పిటిసి రాజేశ్వరమ్మ, తిప్పన సురేష్ డివి రమణ, ఆర్ వి రమణపాల్గొని నివాళులర్పించారు.

# రాయచోటిలో ఉద్రిక్తత

(మొదటి పేజీ తరువాయి)



ఎప్పీ వెంకటాద్రి నిరసన చేస్తున్న అయ్యప్ప స్వామి భక్తులతో మాట్లాడి సర్ది చెప్పారు. ఇదే సమయంలో ఇటువైపు నుంచి ముస్లీం సోదరులు బంగ్లా సమీపంలో గూమికూడటంతో అటు వైపు నుంచి అయ్యప్పలు జై శ్రీరామ్ అం టూ నినాదాలు చేశారు. మైనార్టీ సోదరులు కూడా నినాదాలు చేశారు. ఎమి జరుగుతుందోనని పోలీసులు కూడా అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. అనం తరం మంత్రి మండిపల్లి వచ్చి సర్దిచెప్పడంతో సర్దుమణిగింది.

**హిందు, ముస్లీం సోదరులు కలసిమెలసిఉండాలి : మంత్రి**

రాయచోటి పట్టణంలో హిందూ, ముస్లీం సోదరులు కలసి మెలసి ఉండా లని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. మనమంతా అన్నదమ్ముల్లా కలిసి మెలిసి నడుస్తున్న సమయంలో కొందరు చెప్పే మాటల వల్ల ఈ విధంగా పట్టణంలో అశాంతి వాతా వరణం ఏర్పడిందన్నారు. మత సామరస్యానికి ప్రతిక రాయచోటి పట్ట ణం అని చాటుదామన్నారు. శనివారం నాడు హిందూ సోదరులు 10 మంది, ముస్లీం సోదరులు పది మంది స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్, ఎస్పీ సమక్షంలో ఇరు వర్గాలకు ఏ విధంగా నచ్చితే సర్దుకొని ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పుదామని ఆయన పిలుపు నిచ్చారు. ఈ సంఘటనలో ఎవ్వరికైనా బాధ కలిగి ఉంటే పోలీసులు తరపున, నా తరపున పజలకు క్షమాపణ చెప్పుతున్నానని తెలిపారు.

**పోలీసులకు పలు సూచనలు ఇచ్చిన ఎస్పీ విద్యా సాగర్ నాయుడు**

శుక్రవారం మధ్యాహ్నం జిల్లా ఎస్పీ విద్యా సాగర్ నాయుడు ఠాణా సమీపంలోకి చేరుకుని అక్కడి పరిస్థితుల పై ఆరా తీశారు. శాంతి భద్రతలు అదుపు లోకి తేవాలని పోలీసులకు సూచించారు. ఠాణా పరిసరాల్లో ఎక్కువ మంది గూమి కూడకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీ సులు అందరు అలర్టుగా ఉండాలన్నారు. పట్టణంలో ప్రశాంత వాతావరణానికి ప్రతి ఒక్కరు సహకరించా లన్నారు. సుమారు గంట పాటు జిల్లా ఎస్పీ విద్యా సాగర్ నాయుడు ఠాణా సమీపంలో కలియ తిరుగుతూ పరిస్థితిని అదుపులోకి తీసుకొని వచ్చారు. ఎక్కడ ఎలాంటి సంఘటనలు జరిగినా నాకు సమాచారం ఇవ్వాలని ఆయన పోలీసులకు సూచించారు.



# కార్యకర్తలే మా బలం...అండ

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు , ప్రతి టిడిపి కార్యకర్త కష్టపడి పనిచేయడం వల్లనే ఇంతటి గొప్ప అవకాశం దొరికిందన్నారు, మీ ప్రియతమ నాయకుడు పుత్తా నరసింహారెడ్డికి గత 20 సంవత్సరాలుగా మీరందరూ ఇచ్చిన సహకారాన్ని ఇప్పుడు నాకు ఇస్తున్న ఈ అవకాశాన్ని గుర్తుపెట్టుకుంటామని ఏ కార్యకర్తకు ఏ సమస్య వచ్చినా ఎప్పటికీ తెలుగుదేశం పార్టీ అందుబాటులో ఉంటుందని మీకందరికీ నేను అందుబాటులో ఉంటానని ఏ సమయంలోనైనా ఫోన్ చేసి గాని వ్యక్తిగతంగానే కలిస్తే మీ సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానన్నారు, గత ఐదు సంవత్సరాలలో గత వైసిపి ప్రభుత్వము యొక్క అరాచకాలుకు విసుకు చెంది రాబోవు కాలంలో ఇంకా నష్టం జరుగుతుందని ఆ నష్టం నివారించడానికి అభివృద్ధి పథంలో నడిపించేందుకు తెలుగుదేశం పార్టీకి పట్టడం అభినందనీయమన్నారు, మీ అందరి సహకారంతో కమలాపురం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు, ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలల సమయంలోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం మేరకు పింఛను పంపిణీ పెంచి పంపిణీ చేశామన్నారు, అదేవిధంగా మరో దీపం పథకాన్ని కూడా ప్రవేశపెట్టారని త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కూడా అమలు అవుతుందని తెలిపారు, కమలాపురం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అహర్నిశలు కృషి చేస్తానన్నారు,అనంతరం టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నంసింహారెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికలలో నియోజకవర్గఅభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామన్నారు, కమలాపురం నియోజకవర్గం ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడి ఉందని ప్రస్తుతం నియోజకవర్గంలోకి పరిశ్రమలు కూడా వస్తున్నాయని వాటి ద్వారా ఉద్యోగాలు పొందవచ్చును అన్నారు, కమలాపురం సమీపంలోని పాపాగ్ని నదిపై నిర్మిస్తున్న వంతెన పనులు నిలిచాయని అయితే ఎమ్మెల్యే కృషితో అన్ని అనుమతులు వచ్చాయని ఒక వారంలో ఆ పనులను కూడా ప్రారంభించి రెండు నెలల్లో పూర్తి చేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో ఖాదర్ బాషా వాసుదేవరెడ్డి దివాకర్ రెడ్డి జంపాల నరసింహారెడ్డి ఆరు మండలాల కన్వీనర్లు రాఘవరెడ్డి భాస్కర్ రెడ్డి కృష్ణారెడ్డి గంగిరెడ్డి నాగేశ్వరరెడ్డి గంధం మోహన్ బాబు చెన్నూరు శివారెడ్డి బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రాంప్రసాద్ రెడ్డి బిజెపి నియోజకవర్గ అధ్యక్షులు చంద్రమోహన్ రెడ్డి తెలుగు త జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మల్లేష్ స్థానిక టిడిపి నాయకులు రెడ్డి కరీం మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు..

# డా॥ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు పట్టణం కడప రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ డా॥ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి వేడుకలలో పాల్గొని పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపశిల్పి ఆయన ఆశయాలను సాధించేందుకు కృషి చేయాలన్నారు. రాబోయే రోజుల్లో ఎలా ఉండాలో ఆలోచించి రాజ్యాంగాన్ని రూపదిద్దిన కర్త అని కొనియాడారు. అలాగే ఇక్కడి విగ్రహం చిన్నది కాబట్టి నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దాసరిబాబు, గూడం రాజ సుబ్బయ్య, బి.ఎన్. శ్రీనివాసులు, బి.ఎన్. సుధాకర్ రెడ్డి, ఎ.పి. రవీంద్ర పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నగర్‌కి నీటి సమస్యను పరిష్కరించిన కమిషనర్..!

బద్వేల్,మేజర్‌న్యూస్:పురపాలక పరిధిలోని ఏ.యం.యల్. నగర్ త్రాగు నీటి సమస్య వల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు గురవు తున్నారని ప్రజా ప్రతినిధుల మున్సిపల్ కమిషనర్‌కు తెలపగా వారి సూచనల మేరకు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ కాలనీని సందర్శించి త్రాగు నీటి సమస్య తీవ్రంగా ఉండడంవల్ల నీటి సరఫరా చేయి సిబ్బంది పిలిపించి వారితో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించి కాలనీ వాసులు లకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని ఇంజనీరింగ్ అధికారులను అదేశించడంతో ఏ.యం.యల్.నగర్ కు పైప్ లైన్ వేయడం ద్వారా సుమారు 300 కుటుంబాలకు త్రాగు నీటి సమస్య తీరిందని స్థానికులు అన్నారు.గతంలో మునిసిపల్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నప్పటికీ వారు ఏ మాత్రం పట్టించుకోకుండా అడపాదడప ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేసేవారని ప్రస్తుత మున్సిపల్ కమిషనర్ చొరవతో మా కాలనీకి మునిసిపల్ అధికారులు మంచినీరు అందించడం వల్ల కాలనీ వాసులుమునిసిపల్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలో



ఏవైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తెచ్చిన యెడల సత్వరమే సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ తో పాటు మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ పి. మహేష్ మరియు వాటర్ సిబ్బందిపాల్గొన్నారు .

# ఎరువులు, పురుగుమందుల వినియోగంలో జాగ్రత్త వహించండి

## వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి



ముద్దనూరు, మేజర్‌న్యూస్: పంటలకు అవసరమైన ఎరువులు, అలాగే తెగుళ్ల నివారణకు అవసరమైన పురుగు మందుల వాడకంలోరైతులు జాగ్రత్త వహించాలని, ఇష్టానుసారంగా ఎరువులను పురుగుమందులను వాడ కూడదని ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి సూచించారు. ముద్దనూరు మండలంలోని రాజుగురువాయపల్లె గ్రామంలో సాగు చేసిన శనగ, కంది పంటల ను పరిశీలించి శనగ పంటకు సోకే వేరు కుళ్ళు తెగులు, కంది పంటకు సోకే మారుకా మచ్చల పురుగు తెగుళ్ల నివారణ పై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు తగు సలహాలు సూచనలు అందించిట్లు తెలిపారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి శనగ పంట ను పరిశీలించి వేరు కుళ్లు తెగులు నివారణకు గాను టేబుకొన జోల్ 1యమ్.యల్. మరియు పచ్చ పురుగునివారణకు గాను బ్యారాజైడు 350 యమ్.యల్.ఒక ఎకరానికి అలాగే 19.19.19 ఒక లీటర్ నీటికి 10 గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేయాలని కోరారు.అలాగే కంది పంటలో మారుకా మచ్చల పురుగు నివారణకు గాను కోరాజిన్ అనే మందును 60 యమ్.యల్.ఒక ఎకరానికి కలిపి పిచికరి చేయాలని కోరారు.అలాగే 13.0.45 పొటాషియం నైట్రేట్ ను 5 కిలోలు ఒక ఎకరానికి కలిపి పిచికారీ చేయాలని తెలిపారు.రైతులు అప్రమత్తంగా ఉండాలి అని సూచించారు.గ్రామ రైతులు పాల్గొన్నట్లు వివరించారు.

# రెవిన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కారం

## జిల్లా లేబర్ అధికారి శ్రీకాంత్ నాయక్



రాజుపాళెం,మేజర్ న్యూస్: గ్రామ రెవెన్యూ సదస్సుల ద్వారా రైతుల భూ సమస్యలు పరిష్కారం అవుతాయని జిల్లా లేబర్ అధికారి మండల స్పెషల్ ఆఫీసర్ బి. శ్రీకాంత్ నాయక్ అన్నారు శుక్రవారం గోపాయపల్లె గ్రామంలోని పాత సచివాలయం లో రెవెన్యూ సదస్సును నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు పరిష్కారం కోసం రైతులు ఈ గ్రామ రెవెన్యూ సదస్సులో తెలియజేసుకోవచ్చు అన్నారు రైతులు అందించిన భూ సమస్యల ఫిర్యాదులను పరిష్కరించడం జరుగుతుందన్నారు తహశిల్దార్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల ద్వారా గ్రామాలకి వచ్చి నేరుగా రైతుల నుంచి భూ సమస్యలను అడిగి తెలుసుకుంటున్నామన్నారు రైతులు ఈ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేనంకోవాలన్నారం రెవిన్యానదన్సలో ముటేషన్ ఇతర భూ సమస్యలను రైతులు తెలిపారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్ స్పెక్టర్ హుస్సేన్ రెడ్డి మండల సర్వేయర్ విజయ భాస్కర్ సీనియర్ అసిస్టెంట్ మస్తాన్ వల్లి వీఆర్వో రైతులు పాల్గొన్నారు

# దళిత బహుజన విముక్తి దాత డాక్టర్ అంబేద్కర్

కలసపాడు, మేజర్‌న్యూస్: ప్రపంచ మేధావి నవభారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 68 వ వర్ధంతిని పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ మరియు దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కలసపాడు అంబేద్కర్ సర్కిల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం. పగిడితామస్ మాట్లాడుతూ దళిత బహుజన విముక్తిదాత గొప్పవిద్యావేత్త, మానవతావాది, ప్రపంచ యుగ పురుషుడు బాబాసాహెబ్ అంబేద్కర్ చిరస్మరణీయులని ఆయనకు వర్ధంతి ఉంటుంది గానీ మరణము ఉండదని, కోట్లాది బహుజనుల గుండెల్లో, భారత రాజ్యాంగం రూపంలో బ్రతికే ఉన్నారని ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. సామాజిక న్యాయం అంబేద్కర్ సిద్ధాంతమని నిత్యం అంబేద్కర్ వాదులమని చెప్పుకుంటే సరిపోదని ఆత్మగౌరవంతో జీవించి ఆయన ఆశయ సాధనకు కృషి చేసినప్పుడే ఆయనకు నిజమైన నివాళులు అర్పించిన వారవుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో బోధన బోయిన నారాయణ ఎంపిటిసి రమేష్ దళిత నాయకులు పసుపుల శేఖర్, యేసు రత్నం, జాన్ బాబు, పగిడి థామస్, టి ఏ కొండయ్య, , రామ్మోహన్ గుడి అమర్నాథ్ సామెల్ పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# యస్సి,ఎస్టీ, చేనేత విద్యుత్ బకాయిలు రద్దు చేయాలి

జమ్మలమడుగు రూరల్, మేజర్ న్యూస్: జమ్మలమడుగు నియోజకవర్గం లో గత వైస్సార్సీపీ ప్రభుత్వ హాయంలో ఇస్టానుసారంగా విద్యుత్ రేట్లు పెంచుకుంటూ పొయ్యారని తక్షణమే బకాయిలు రద్దు చేయాలని బిజెపి మహిళా నాయకురాలు మెరుగు అరుణ కుమారి కోరారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ గత వైస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో విద్యుత్ రేట్లు ఇష్టానూసారంగా పెంచారని దీనివల్ల నిరుపేద యస్సి,ఎస్టీ మరియు చేనేత వారు బకాయిలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే బకాయిలు రద్దు చేసేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక చైర్ పర్సన్ శ్రీ వి శ్రీనివాస ఆంజనేయమూర్తి రిటైర్డ్ జడ్జి గారికి వినతిపత్రం ఇచ్చారు. చైర్ పర్సన్ సానుకూలంగా స్పందించి సమస్యలు త్వరగా పరిష్కారం అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.



# రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు తులసి రెడ్డి ఘన నివాళి



వేంపల్లి, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అందరివాడని రాజ్యసభ మాజీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతి నిధి డాక్టర్ తులసి రెడ్డి అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ నేడు ప్రతి భారతీయుని కర్త వ్యం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయంకృషి స్వీయ ప్రతిభకు అంబేద్కర్ నిలువెత్తు నిదర్శనం అన్నారు. కుల వ్యవస్థ నిర్మూలన కోసం జీవితాం తం కృషి చేశారన్నారు స్వయంగా శారదా కబీర్ అని బ్రాహ్మణ స్త్రీని రెండవ వివాహం చేసుకొని కులాంతర వివాహాలను అంబేద్కర్ ప్రోత్సహించారన్నారు. ఆయన అందరివాడనీ కానీ కొందరు ఆయనను కొందరి వాడిగా చిత్రీకరించి ఆయన ప్రతిష్టను తగ్గించడం శోచనీయం అన్నారు ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సౌమ్యవాదం గణతంత్ర రాజ్యం, అనే నాలుగు స్తంభాల మీద స్వేచ్ఛ సమానత్వం, న్యాయం, సౌబ్రాంతృత్వం అనే నాలుగు దూలాల మీద భారత రాజ్యాంగ సౌధాన్ని అంబేద్కర్ నిర్మించారన్నారు. ఈ కార్యక్రమంలో అమర్నాథ్ రెడ్డి ఉత్తన్న, నాగరాజు, ఐచర్ రమణ, వినయ్, వెంకటేష్, మాస్, బాలం సుబ్బరాయుడు ఆర్చర్ సుబ్బ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

### పీసీసీ సభ్యులు అన్వర్



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల పట్టణంలో అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యులు అన్వర్ అంబేద్కర్ విగ్ర హానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అన్వర్ మాట్లా డుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, సమాన హక్కులకై పోరాడి, భారత రాజ్యాంగా న్ని నిర్మించిన స్వాతంత్ర సమరయోధుడు అంబేద్కర్ అని, ఆయన కొనియాడారు. దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశ యాలను నెరవేర్చాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముజాహిద్, ఆసిఫ్, శీను, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

### రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి



వ్రులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని రాజ్యాంగ నిర్మాతకు జిల్లా ఎంపీ అవి నాష్ రెడ్డి ఆయన చిత్రపటా నికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సేవలను తలు చుకుంటూ భారతదేశంలో అంటరానితనం, సామాజిక అసమానతల నిర్మూలనకు తన జీవితాన్ని అంకితం చేసిన యోధుడుబిభారత స్వతంత్ర సమరయోధుడు రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బాబా సాహెబ్ అం బేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఇవే మా ఘన నివాళులు అని ఎంపీ అవినాష్ రెడ్డి తెలియజేశారు.

# హోమ్ గార్డుల సేవలు అభినందనీయం

### –హోమ్ గార్డుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత –అదనపు ఎస్పీ ప్రకాష్ బాబు

కడప క్రైమ్ మేజర్ న్యూస్ : పోలీసులతో సమానంగా విధులు నిర్వర్తిస్తూ అందరి మన్ననలు చూరగొంటున్న హోమ్ గార్డుల సేవలు అభినందనీయమని జిల్లా అదనపు ఎస్.పి కె.ప్రకాష్ బాబు కొనియాడారు. శుక్రవారం 62 వ హోమ్ గార్డుల వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్.పి శ వి.విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు నగరంలోని పెరేడ్ గ్రౌండ్ లో మంగళవారం నిర్వహించిన వేడుకలకు అదనపు ఎస్.పి కె.ప్రకాష్ బాబు ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోమ్ గార్డుల పెరేడ్‌ను పరిశీలించి, గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం అదనపు ఎస్.పి మాట్లాడుతూ హోమ్ గార్డ్స్ వ్యవస్థ ఆవిర్భావ నేపధ్యాన్ని వివరించారు. జిల్లాలోని హోమ్ గార్డ్స్ ఆర్గనైజేషన్ లో 607 మంది జనరల్ డ్యూటీ హోమ్ గార్డులుగా, 95 మంది ఆన్ పేమెంట్ డ్యూటీ హోమ్ గార్డులుగా విధుల్లో ఉన్నారన్నారు. సివిల్, ఎ.ఆర్ పోలీసులతో సమానంగా హోమ్ గార్డ్స్ పోలీస్ శాఖకు, పోలీసు శాఖతో పాటు అగ్నిమాపక, ఆర్.టి.ఓ, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్, జైళ్ల శాఖ, టి.టి.డి విజిలెన్స్ తదితర వాటిలో కీలక విధులు నిర్వర్తిస్తూ ఆయా శాఖలకు వెన్నెముకగా నిలిచారని అదనపు ఎస్.పి (అడ్మిన్) గారు పేర్కొన్నారు.. ఏ .ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య మాట్లాడుతూ హోమ్ గార్డుల వ్యవస్థాపక దినోత్సవం ద్వారా హోమ్ గార్డుల ప్రాధాన్యతను, పోలీసు శాఖ కు వారు అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ ప్రతి ఏడాది ' హోమ్ గార్డ్ రైజింగ్ డే' నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. హోమ్ గార్డుల సంక్షేమానికి జిల్లా పోలీస్ యంత్రాంగం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. పోలీస్ రిక్రూట్ మెంట్ లో హోమ్ గార్డులకు కానిస్టేబుళ్ల ఎంపికలో ప్రత్యేకంగా రిజర్వేషన్ అమలు చేస్తున్నారని తెలిపారు. క్రమశిక్షణ, సమన్వయంతో విధులు నిర్వర్తిస్తూ



జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం విధుల్లో అత్యుత్తమ పనితీరు కనబరచిన హోమ్ గార్డులకు, క్రీడా పోటీల్లో గెలు పొందిన వారికి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందచేశారు. కార్యక్ర మంలో ఏ.ఆర్. డి.ఎస్.పి మురళీధర్, కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు, ఎస్.బి ఇన్స్పెక్టర్ రెడ్డెప్ప, డి.పి.ఓ ఎ.ఓ జ్యోతి, పోలీస్ వెల్ఫేర్ హాస్పిటల్ వైద్యులు డా. మేరీ సుజాత, ఆర్.ఐ లు ఆనంద్, శ్రీశైల రెడ్డి, టైటస్, వీరేష్, నగరంలోని సి.ఐ లు, ఆర్.ఎస్.ఐ.లు, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, హోమ్ గార్డులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పెన్నా నదిలో దిగి యువకుడు గల్లంతు



చెన్నూరు, మేజర్ న్యూస్ : పెన్నా నదిలో యువకుడు గల్లంతైన ఘటన శుక్రవారం మండలంలోని వాటర్ గండి వద్ద జరిగింది. మండల పరిధిలోని వాటర్ గండి వద్ద శుక్రవారం మధ్యాహ్నం స్నేహితులతో కలిసి విహార యాత్ర కోసమని వచ్చి పెన్నా నదిలోకి ఈత కొట్టడం కోసం నీటిలోకి దిగి దాట్ల యోహాన్ (20)అనే యువకుడు నదిలో గల్లంతు అయినట్లు సీఐ పురుషోత్తం రాజు తెలిపారు. దాట్ల యోహాన్ కడప నగరంలోని అశోక్ నగర్ కి చెందిన ప్రతాప్ కుమారుడుగా పోలీసులు గుర్తించారు.

## హత్య చేసిన కేసులో ముద్దాయికి జీవిత ఖైదు



కడప క్రైమ్, మేజర్ న్యూస్ : షేక్ ఖాదర్ వల్లిని చంపిన కేసులో ముద్దాయి షేక్ షాకు కోర్టు జీవిత ఖైదు విధించిన ఇందుకు సంబంధించిన వివరాలు రాయల్ హాల్ దగ్గర, కడప నగరం రాయల్ హాల్ వీధికి చెందిన షేక్ ఖాదర్ వల్లి అను అతనిని కడప నగరము నందు కడప 1 టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన సులభ్ కాంప్లెక్స్ ఎదు రుగా పైన తెలిపిన ముద్దాయి మృతున్ని వెంబడించి, అప్పుడు మృతుడు క్రింద పడగా ముద్దాయి అతని వద్ద ఉన్న కత్తితో మృతుడి పైన పడి గొంతు కోసి చంపినాడు. ఆ తర్వాత ముద్దాయి ని పోలీస్ వారు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినారు. అప్పటి కడప వన్ టౌన్ సిఐ సత్యనారా యణ ఛార్జ్ షీట్ దాఖలు చేసినారు. ఈ కేసులో కోర్టు వారు కేసు పూర్వో పరాలు విచారించన పిమ్మట ముద్దాయిలకు జీవిత ఖైదును విధించి నారని కడప వన్ టౌన్ సిఐ . రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపినారు.

## రోడ్డు ప్రమాదంలో 108 డ్రైవర్ మృతి



బ్రహ్మంగారిమఠం, మేజర్ న్యూస్: కడప జిల్లా బ్రహ్మంగారిమఠం రవీంద్ర నగర్ వీధికి చెందిన సంగటి రమేష్ 32 సంవత్సరాలు వయసు గురువారం గువ్వల చెరువు ఘాట్ రోడ్లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు వివరాల్లోకెళ్తే 108 వాహన డ్రైవర్‌గా విధులు నిర్వ హిస్తున్న రమేష్ 108 వాహనం బ్రేకులు ఫెయిల్ కావడంతో వాహనం అదుపుతప్పి మృతి చెందారు ఘటంతో బ్రహ్మంగారిమఠం గ్రామంలో విషాద ఛాయలనుకున్నాయి మృతుడికి ఇద్దరు చిన్నపిల్లలు కలరు. పలువురు మండల నాయకులు మృతదేహం వద్ద నివాళు లర్పించారు. కుటుంబ సభ్యుల పరామర్శించి ధైర్యం చెప్పారు.

## భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం తహసీల్దార్ సరస్వతీ



చెన్నూరు, మేజర్ న్యూస్ : పరిష్కారం కానీ భూ సమస్యల శాశ్వత పరిష్కారమే రెవెన్యూ సదస్సుల ప్రధాన లక్ష్యమని తహసీల్దార్ సరస్వతి అన్నారు. మండలంలోని కనపర్తి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహసీల్దార్ పాల్గొన్నారు. ఈ ఆమె మాట్లాడుతూ ప్రభుత్వానికి అందుతున్న అర్జీలలో దాదాపు ఎక్కువ శాతం భూ సంబంధిత సమస్యలే వస్తున్నాయని కావున వాటిని పరిష్క రించాలని లక్ష్యంతో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సదస్సులలో రైతుల ఇళ్ల వద్దకే వెళ్లి వారి యొక్క భూ సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. తమ దృష్టికి వచ్చిన భూ సమస్యలను 45 రోజుల్లోగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఆయా సమస్యలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఇదే సదస్సులలో వినతి పత్రా లు అందజేయవచ్చునని తెలిపారు. అనంతరం రైతులని వినతి పత్రాలు స్వీకరిం చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వెంకటరమణ, ఆర్ఐ సౌజన్య, సర్వేయర్ సోమశేఖర్, మండల ప్రత్యేక అధికారి, వీఆర్వోలు, పాల్గొన్నారు

# శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణకు కృషి

### - టూటౌన్ ఎస్.ఐ.గాయత్రి



మదనపల్లె, మేజర్‌న్యూస్ : శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు కృషి చేయనున్నట్లు మదనపల్లె రెండో పట్టణ నూతన ఎస్.ఐగా బాధ్య తలు గాయత్రి స్పష్టం చేశారు. గతంలో ఇక్కడ ఎస్.ఐగా పనిచేస్తున్న రవి కుమార్ పిటిఎం మండలానికి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో మదనపల్లె 2టౌన్ కు వచ్చినట్లు ఎస్.ఐ గాయత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ పిఎస్ పరిధిలో శాంతిభద్రతలకు సంబంధించి ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకు రావాలని కోరారు. మహిళల సమస్యల పరిష్కారం, నేరాల నియంత్రణపై దృష్టి సారించనున్నట్లు తెలిపారు.

## దళవాయిపల్లి పాఠశాలలో క్రాఫ్ట్ ఎగ్జిబిషన్



పుల్లంపేట, మేజర్ న్యూస్ పుల్లంపేట మండలం దళవాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో డిసెంబర్ 7న తలపెట్టిన ..మెగా పేరెంట్ మీటింగ్‌ని పురస్కరించుకుని ఈ రోజు పేపర్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. తల్లితండ్రులు, పిల్లలు ఎంతో ఉత్సాహంగా, వినూత్నంగా వివిధ క్రాఫ్ట్ మెటీరియల్ తక్కువ ఖర్చుతో తయారు చేశారు.మండల విద్యాధికారి,మండల తహసీల్దారు, జిల్లా నోడల్ ఆఫీసర్స్ చూసి సృజనాత్మకంగా ఉన్నాయని ప్రశంసించారు. ఉపాధ్యాయుడు రమణ ఆధ్వర్యములో జరిగిన ఈ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్.. లో రమణ మాట్లాడుతూపిల్లల తలితండ్రులని కూడా ఇలా పాఠశాల కార్యక్రమాలలో పాల్గొనేలా చేస్తే..ఇలాంటి మెటీరియల్ ఇంకా ఎన్నో తయారు చేస్తారని వారికి నా ధన్యవాదాలు తెలియజేశారు.అధికారులు ప్రశంసించడముతో విద్యార్థులు మిక్కలి సంతోషించారు. కార్యక్రమంలో తల్లితండ్రులు,మండల అధికారులు, ఉపాధ్యాయులు మల్లికార్జున,ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి రెవిన్యూ సదస్సులు




పీలేరు మేజర్ న్యూస్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమానికి వారి అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు రైతుల సదస్సులు కూడా నేటి నుండి జనవరి 8వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని పీలేరు మండలం తాసిల్దార్ కే భీమేశ్వరరావు తెలిపారు. శుక్రవారం మండలంలోని మేళ్లచెరువు సచివాలయంలో రెవెన సదస్సులు జరిగింది ఈ సదస్సులో రైతులతోపాటు గ్రామస్తులు కూడా హాజరయ్యారు. రైతులకు సంబంధించి మోటిషన్, రైస్ కార్డులు, ఇంటి జాగాలు, భూమి పట్టాల కొరకు దరఖాస్తులు దేవాదాయ శాఖకు చెందిన రెండు దరఖాస్తులు మొత్తం 103 దరఖాస్తులు వచ్చాయని వీటిని అన్నింటినీ మా పరిధిలో వీలైనంత వరకు పరిష్కరిస్తామని తెలిపారు. రెండు రోజులకు మునుపు ఈ గ్రామంలో వీఆర్ఏల ద్వారా తెలియజేశామని ఇలాంటి వివాదాలకు చోటు లేకుండా భూ పరిష్కారాలు చేస్తామని భీమేశ్వరరావు తెలిపారు. సదస్సులో సర్వే డిటి సుబ్రహ్మణ్యం, మండల సర్వేయర్ కిరణ్మయి, గ్రామ విఆర్ఓ కదిరప్ప, నీటిపారుదల శాఖ అధికారి శావల నాయక్, పోలీస్ సిబ్బంది అటవీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన పాలిటెక్ ఫెస్ట్ 2024

కలికిరి మేజర్ న్యూస్ : స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో రెండు రోజులుగా జరుగుతున్న పాలిటెక్ ఫెస్ట్ 2024 కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్, కలికిరి నందు జరిగిన పాలిటెక్ ఫెస్ట్ కార్యక్రమానికి ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 14 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు పాల్గొని వివిధ ప్రాజెక్టులను ఆవిష్కరణలను ప్రదర్శించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారనికళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరావు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి (రీజినల్ పాలిటెక్ -2024)న్యాయ నిర్ణేతలుగా డా నగేష్‌కుమార్, ప్రొఫెసర్ ఇ.ఇ.ఇ. శాఖ విభాగాధిపతి, జేఎన్టీయూఏ , ఇంజినీరింగ్ కళాశాల, కలికిరి, కరీముల్లా ఖాన్ , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ , మదనపల్లి, యల్.సి. వాసుదేవన్ , రిటైర్డ్ . జిమ్ , ఎస్ ఆర్ కె ఫుడ్స్ పీప్ట్. ల్టిడ్ . కలికిరి వారు వ్యవహరించారు. 298 విద్యార్థులలో ప్రభుత్వ పాలిటెక్నిక్, కలికిరి డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ 2 “ఎక్టోలైఫ్ : ది వరల్డ్ ఫస్ట్ ఆర్టిఫిషల్ వంబు ఫెసిలిటీ ఆవిష్కరణకు మొదటి విజేత, యస్.వి. ప్రభుత్వ పాలిటెక్నిక్, తిరుపతి కళాశాలకు చెందిన డిప్లొమా ఇన్ సివిల్ ఇంజనీరింగ్ విభాగ విద్యార్థులు ప్రదర్శించిన ఫ్లడ్ రెసిస్టెంట్ ఫ్లోట్ హౌస్ ఆవిష్కరణకు రెండవ విజేతలుగా ఎంపికయ్యారు 20 ఉత్తమ ఆవిష్కరణలను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికచేశారు. ఎంపికయిన మొదటి విజేతకు బహుమతిగా రూ. 25000 రెండవ విజేతకు రూ.10000 బహుమతిగా నగదులను ముగింపు కార్యక్రమంలో డా. యస్. శ్రీనివాసులు బహుమతులను అందజేసారు. కార్యక్రమంలో యం. శివరామ క్రిష్ణ, ఇసిఇ. విభాగాధిపతి, బి. సాంబశివా రెడ్డి, ఇ.ఇ.ఇ. విభాగాధిపతి, డా. పి. రఘు, జనరల్ సెక్షన్ విభాగాధిపతి కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



# శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు : మంత్రి మండిపల్లి



సంబేపల్లి, మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లాలో శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సుల కార్య క్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని మంత్రి మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సంబేపల్లి మండలం మోటకట్ల గ్రామంలో జరిగే రెవెన్యూ సదస్సుల కార్యక్రమానికి మంత్రి మండిపల్లి, కలెక్టర్ శ్రీధర్ చామకూరి లు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో నూటికి 90 శాతానికి పైగా భూ సమస్యలు ఉన్నాయని భూ సమస్య ల పరిష్కారానికి ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వ హించడం జరుగుతుందన్నారు. అధికారులు రెవెన్యూ సదస్సులలో భాగస్వాములై ప్రత్యేక శ్రద్ధతో ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. తీసుకున్న ప్రతి ఫిర్యాదుకు సంబంధిత అర్జీదారునికి రసీదు ఇచ్చి సమస్యలు పరిష్కరించాలన్నారు.రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందనే నమ్మకాన్ని ప్రజలకు కల్పించి సమస్యలు పరిష్కరించాలన్నారు. మీ భూమి- మీ హక్కు డిసెంబర్ 6 నుంచి జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులు 33 రోజులపాటు నిర్వహించడం జరుగు తుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లన్నారు. రాబోయే రోజులలో జిల్లాలో శాశ్వత భూ సమస్య ల పరిష్కారానికి రెవెన్యూ సదస్సుల ద్వారా చర్యలు తీసుకోవ డం జరుగుతుందన్నారు. అనంతరం కలెక్టర్ శ్రీధర్ చామ కూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మ కంగా నిర్వహించే రెవిన్యూ సదస్సులను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్థాయిలో ఉన్న భూ వివాదాల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి.. రెవెన్యూ సదస్సుల నిర్వహణకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. డిసెంబర్ 6 నుండి 2025 జనవరి 8 వరకు రెవిన్యూ సదస్సుల నిర్వహణ ఉంటుందని భూ సమస్యలన్నీ పరిష్కరించుకోవచ్చు అన్నారు. ఇకనుంచి భూ సమస్యలపై భాదితులు ప్రభుత్వం చుట్టూ తిరగడం కాదు ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్లి సమస్యను పరిష్కరించాలన్నదే మీ భూమి మీ హక్కు రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశమన్నారు.

## ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

### మండల తహసీల్దార్ శ్రీనివాసులు




లక్కిరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్ లక్కిరెడ్డిపల్లి మండలం దప్పేపల్లి గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సుల కార్యక్రమానికి మండల యువ నాయకుడు యనుమల మదనమోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యనమల మదన్‌మోహన్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవలని మండలంలో అధికంగా భూ సమస్యలు ఉన్నాయని భూ సమస్యల పరిష్కారానికి ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉచ్చుకొని గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను పూర్తిగా రద్దు చేసి రైతులకు మేలు చేయడం జరిగిందన్నారు. అధికారులు రెవెన్యూ సదస్సులలో భాగస్వాములై ప్రత్యేక శ్రద్ధతో ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ సమస్యలు ఈ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవచ్చునని అవగాహన కల్పించాలని తెలిపారు. తహసి ల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మ కంగా నిర్వ హించే రెవిన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. డిఆర్‌డిఏపిడి సత్యనారాయణ మాట్లాడుతూ భూ సమస్యలన్నీ పరిష్కరించు కోవచ్చు అన్నారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ సిబ్బందితోపాటు గ్రామ నాయకులు ఉమా మహేశ్వర్ రెడ్డి, కిట్టు, గోవిందు వెంకటేష్, ఆనంద్, రెడ్డయ్యయాదవ్, రామాంజి యాదవ్, పెద్ద ఓబులేసు, రెడ్డయ్య, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## జీవో 145 కు వ్యతిరేకంగా న్యాయవాదుల నిరసన



రాయచోటి టౌన్, మేజర్ న్యూస్: రాష్ట్రంలో ప్రతి జిల్లా కేంద్రంలో ఉన్న మొదటి తరగతి జిల్లా కోర్టులలో ఎన్‌డిపిఎస్ యాక్ట్ ప్రకారం జరగవల సిన క్రిమినల్ కేసులు జరిగే అవకాశం లేకుండా తీసుకొచ్చిన జీవో 145 ను తక్షణ రద్దు చేయాలని కోర్టు విధులను బహిష్కరించి రాయచోటి కోర్టు ఎదుట న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాయచోటి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రెడ్డయ్య ఉపాధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ జీవో 145 వలన రాష్ట్రంలోని 26 జిల్లాలలో కూడా భవిష్యత్తులో ఎన్‌డిపిఎస్ ఆక్ట్ ప్రకారం నమోదు అయ్యే కేసులు ఆయా జిల్లా కేంద్రాలలో జరిగే అవకాశం లేకుండా పోతుందన్నారు. రాయలసీమ జిల్లాల మొత్తానికి తిరుపతి కేంద్రంగా ఒకే కోర్టు ఉంటుందని కోస్తా ప్రాంతంలో నాలుగు కోర్టులు మాత్రమే పనిచేస్తాయని దీనివలన కక్షి దారులు సుదూర ప్రాంతాలకు ప్రయా ణం చేసి వారికి ఆర్థికభారం పెరిగి పోయే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి నాగ ముని భారత న్యాయవాదుల సంఘం కడప అన్నమయ్య ఉమ్మడి జిల్లా అధ్యక్షులు టీ. ఈశ్వర్ న్యాయవాదులు శ్రీని వాస్‌రెడ్డి, ఆనంద్‌కుమార్, రాజమనోహర్, ధనుంజయ్‌కుమార్ రామాంజులు, రవిశంకర్, తాహిర్ నాగమల్లు, వీర భద్రయ్య, కుసుమ, వరలక్ష్మి, ఖాదర్ బి, సయ్యద్ బాషా, ఇలియాస్ భాష, పాల్గొన్నారు

## ఉపాధ్యాయుడుమృతిపై సమగ్ర విచారణ చేపట్టాలని మంత్రికి వినతి




రాయచోటి టౌన్, మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలో కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉర్దూ పాఠశాల జరు తున్న సమయంలో ఉపాధ్యాయుడుపై విద్యార్థులు దాడి చేసి చంపడం అనేది దారుణమైన ఘటన అని దీని పై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి విచా రణ జరిపి విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని శుక్రవారం రాయచోటి పట్టణంలో పిడియస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకన్న రాష్ట్ర రవాణా యువ జన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరిగిన ఘటన పై పూర్తి స్థాయిలో జిల్లా విద్యాశాఖ అధికారులు విచారణ చేపట్టలేదన్నారు ప్రాథమికంగా విద్యార్థులు జులాయిగా తిరిగేవాళ్లు ఉండడం వల్లనే ఈ సంఘటన జరిగిందని, అయితే గంజాయి, ఇతర మాదకద్రవ్యాలుకు అలవాటు కారణం తెలుస్తుందని,దీని పైన కూడా విచారణ చేపట్టాలన్నారు.నిందితులను కఠినంగా శిక్షించే విధంగా చర్యలు తీసుకోని పునరావృతం కాకుండా చూడాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

# ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ యూనిట్

## 29 కోట్లతో 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణం

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు 29 కోట్లతో మంజూరైన క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణాన్ని చేపట్టేందుకు చర్యలు తీసుకోవడం జరుగు తోందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మంత్రి రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణానికి సంబంధించి ఆసుపత్రి వైద్యాధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్నమయ్య నూతన జిల్లాలో 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణం చేపట్టడం ఎంతో శుభ పరిణామన్నారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నమయ్య నూతన జిల్లాకు 29 కోట్లతో క్రిటికల్ కేర్ యూనిట్ మంజూరు చేయడం జరిగిందని ఈ యూనిట్ నిర్మాణాన్ని త్వరలో చేపట్టడం జరుగుతుందన్నారు. క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణం పూర్తయితే రోడ్డు ప్రమాదాలకు గురైన క్షతగాత్రులకు ఇతర అత్యవసర వైద్య సేవలు అవసరమైన వారికి ఈ క్రిటికల్ కేర్ యూనిట్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.




# సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రెవిన్యూ సదస్సులు

## తాహసిల్దార్ అరవింద్ కిషోర్




పుల్లంపేట మేజర్‌న్యూస్ రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటుచేసిన రెవిన్యూ సదస్సులను ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలని పుల్లంపేట తాహసిల్దార్ అరవింద్ కిషోర్ తెలియజేశారు. శుక్రవారం పుల్లంపేట మండలం దలవాయిపల్లి గ్రామంలో రెవిన్యూ సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో మోడల్ ఆఫీసర్ కృష్ణారావు పాల్గొన్నారు. సమావేశంలో రెవెన్యూ సమస్యలు 9, గృహ నిర్మాణ శాఖకు సంబంధించి ఏడు, రేషన్ కార్డులకు సంబంధించి 38, పింఛనుకు సంబంధించి మూడు, మొత్తం 57 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా అరవింద్ కిషోర్ మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న భూ సమస్యలను, సర్వే సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వమే గ్రామాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వారి సమస్యలు తీర్చేందుకు ముందుకు వచ్చిందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలని, మండలంలోని ప్రతి రెవెన్యూ విలేజ్‌లోను రెవిన్యూ సదస్సులు ఉంటాయని కావున ఆయా గ్రామాలలో ఉన్న సమస్యలను ఆయా రెవిన్యూ సదస్సులలో అర్జీ రూపంలో అందజేస్తే వాటికి వేగంగా పరిష్కార మార్గాలు చూపుతామని ఆయన తెలియజేశారు. ప్రభుత్వం రెవెన సమస్యలు తీర్చేందుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుశీల్ కుమార్, మండల సర్వేయర్ శ్రీరాములు, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# డాక్టర్ అంబేద్కర్‌కు ఎమ్మెల్యే ఘన నివాళి



కడప ఐటిఐ సర్కిల్ మేజర్ న్యూస్ :భారత రాజ్యాంగ నిర్మాత, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత, భారతరత్న డా. అంబేద్కర్ గారి 68వ వర్ధంతి సం దర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ఆయన విగ్రహానికి ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి, పోలిట్ బ్యూరో సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డిలు పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.

# డిప్యూటీ సీఎం పర్యటన ఏర్పాట్లు వేగవంతం చేయాలి

## జాయింట్ కలెక్టర్ అదితి సింగ్

కడప కలెక్టరేట్ మేజర్ న్యూస్: రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాన్ని అధికారులు సమన్వ యం తో విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ సంబంధితఅధికారులనుఆదేశించారు.శుక్రవారం స్థానిక మున్సిపల్ హై స్కూలు (మెయిన్) నందు మెగా పేరెంట్ - టీచర్ మీట్ కార్యక్రమం లో పాల్గొననున్న రాష్ట్ర డిప్యూటీ సీఎం కార్యక్రమం ఏర్పాట్ల ను జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అధికారులతో కలిసి పరిశీలిం చారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీ నుండి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న మెగా పేరెంట్స్ - టీచర్స్ సమావేశాల కార్యక్రమం లో రాష్ట్ర డిప్యూటీ సీఎం పాల్గొననున్న సందర్భంగా స్థానిక మున్సిపల్ హై స్కూలు (మెయిన్)నందుఏర్పాట్లు,నిర్వహణపై అధికారులతో కలిసి పర్యవేక్షించారు. తొలుత పాఠశాల లోని అన్ని తరగతి గదులను, సభా ప్రాంగణం, సభా వేదిక ఏర్పాటు తదితర వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని తగు సూచనలు, ఆదేశాలను జారీచేస్తూ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. మధ్యాహ్న భోజన ఏర్పాట్లను, భోజన మెనూ ను, మధ్యాహ్న భోజన సహబంతి భోజన ఏర్పాట్ల ను పరిశీలించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి విద్యార్థినీ విద్యార్థుల తో ముఖాముఖి కార్యక్రమం సందర్భంగా కార్యక్రమ ఏర్పాటుకు తరగతి గదులను పరిశీలించి, విద్యార్థినీ విద్యార్థుల తో మాట్లా డారు. అలాగే రాష్ట్ర ఉపముఖ్య మంత్రి పర్యటన సందర్భంగా అధిక సంఖ్యలో విద్యార్థులు, తల్లీ దండ్రులు, ప్రజలు రావడం



జరుగుతుందని త్రాగు నీటి వసతి, షామియాన, టెంట్లు, కుర్చీలు, మైక్, పీఏ సిస్టం తదితరాలు ఏర్పాట్లు ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా చేయాలని అన్నారు. సదరు కార్యక్రమం ఆహ్వాన పత్రిక ప్రోటోకాల్ ప్రకారం అందరికి పంపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, డీఈవో మీనాక్షి, జిల్లా ఉపాధి కల్పన అధికారి సురేష్, డిసెబుల్డ్ సంక్షేమ శాఖ అధికారి కృష్ణ కిషోర్, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, డీఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్, డిఎంహెచ్ఓ నాగరాజు, సమాచార శాఖ ఎడి వేణుగోపాల్ రెడ్డి, డీఈవో మీనాక్షి, స్కూల్ హెచ్.ఎం. నాగమణి, మున్సిపల్ హెల్త్ ఆఫీసరు చంద్రశేఖర్, పోలీస్ అధికారులు,తదితర అధికా రులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
గత 18 సంవత్సరాలుగా దిగ్విజయంగా
నడుపబడుతున్న నేటి దినపత్రిక సూర్యకు
విలేకరులు కావలెను
కడప జిల్లా :
కడప, వ్యవసాయం, ప్రొద్దుటూరు రూరల్, అర్బన్, ప్రొద్దుటూరు క్రైం, జమ్మలమడుగు, అర్బన్, దువ్వూరు, వి.ఎన్.పల్లి, కొండాపురం, మైలవరం, పెద్దముడియం.
సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468

# పోలీసు శాఖలో హోంగార్డుల సేవలు కీలకం



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం నాడు అన్నమయ్య జిల్లాలో అత్యంత వైభవంగా హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవం జరిగింది. హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం సందర్భముగా అన్నమయ్య జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వెంకటాద్రి ముఖ్య అతిథిగా హాజరై హోంగార్డ్స్ కు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, హోంగార్డ్స్ అందరికీ శుభాకాంక్షలు తెలియపరిచారు. అనంతరం జిల్లా అదనపు ఎస్పీ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో హోంగార్డులు 322 మంది విధులు నిర్వర్తిస్తున్నారని, అందులో పురుషులు 303 మంది, మహిళలు 19 మంది విధులు నిర్వర్తిస్తున్నా రని, పోలీస్ శాఖకు సహాయంగా వారు అందిస్తున్న సేవలను కొనియాడారు. పోలీసులతో సమానంగా హోంగార్డులు సేవలు అందిస్తుండటం అభినంద నీయమన్నారు. హోంగార్డు వ్యవస్థ పోలీసుశాఖలో కీలకంగా మారింది, ఎన్నో సంవత్సరాల నుండి టెక్నికల్, సిసిటిఎన్ఎస్, కోర్టు డ్యూటీలు, కంప్యూటర్ విధులు, అన్ని బందోబస్తు విధులలో బాగా పని చేస్తున్నారన్నారు.

హోంగార్డు రైజింగ్ డే సంధర్భంగా నిర్వహించిన క్రీడల పోటీలలో గెలుపొందిన హోంగార్డు సిబ్బంది విజేతలకు బహుమతులు, విధినిర్వహణలో ప్రతిభ కనబరిచిన హోంగార్డ్స్ సిబ్బందికి ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. పోలీసు శాఖలో మీరు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివి, మనం అందరం ఆరోగ్యంగా ఉన్నప్పుడే సక్రమంగా విధులు నిర్వర్తించగల మన్నారు. మీరు మీ కుటుంబ సభ్యులు ఎప్పుడూ సంతోషంగా ఉండాలి, మన పోలీసు జాతి 24 గంటలు విధుల్లో ఉంటాం. నిజంగా పోలీసు శాఖలో విధులు నిర్వర్తిస్తున్న ప్రతి ఒక్కరూ గొప్పవారన్నారు. అహర్నిశలు ప్రజాసేవే ధ్యేయంగా పని చేయాలని సూచించారు.. హోంగార్డ్స్ పరేడ్ కమాండర్ గా, ఎస్ యండీ, తాహీర్ బాషా వ్యవహరించారు. ఈ కార్యక్రమం లో ఏఆర్ డీఎస్పీ చిన్నికృష్ణ, ఏవో .క్రిష్ణుడు, ఎస్బీ సీఐ సత్యనారాయణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు, వి.జె.రామక్రిష్ణ , టి.జాన్ జోసఫ్,పెద్దయ్య, యస్ఐ లు, ఆర్ఎస్ఐ లు,పోలీసు సిబ్బంది హోంగార్డులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకులు పంపిణీ



రైల్వేకోడూరు, మేజర్ న్యూస్ మానవత్వం చాటుకుని నిత్యవసర సరుకులు నెల బత్యం పంపిణీ చేసిన సీనియర్ పాత్రికేయులు పాణ్యం చిన్నయ్య డాక్టర్ బిఆర్ రమణ భారత రాజ్యాంగ నిర్మాత బహుజనుల ఆశాజ్యోతి పేదరిక నిర్మూలన ధ్యేయంగా తన జీవితాన్ని దేశం కోసం అంకితం చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఓబులవారిపల్లి మండలంలోని చిన్నఓరంపాడు పంచాయతీలో ఉన్న ఐలరాజుపల్లి గ్రామానికి చెందిన నిరుపేద అయిన దాసరి సుబ్రహ్మణ్యంకు రైల్వేకోడూరు నియోజకవర్గ ఇన్చార్జి పాత్రికేయులు పాణ్యం చిన్నయ్య డాక్టర్ బి ఆర్ రమణ నిత్యవసర సరుకులు కూరగాయలు ఒక బస్తా బియ్యం పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు కార్యక్రమంలో తిరుపతి టీచర్ డాక్టర్ దాసరి సుబ్రహ్మణ్యం, నరసింహులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజల సేవలో పారిశుద్ధ్య కార్మికులు



రాజంపేట, మేజర్ న్యూస్: రాజంపేట శాసన సభ్యులు అన్న మయ్య జిల్లా వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అకేపాటి అమర్ నాథ్ రెడ్డి 22వ తిరుమల మహా పాదయాత్రలో భాగంగా మున్సి పాలిటీ అధికారుల ఆదేశాలతో పట్టణానికి చేరుకున్న 22వ మహాపాదయాత్రకు పట్టణములో ఎటువంటి అపరిశుభ్రత లేకుండా సానిటరీ వర్కర్స్ సెక్రటరీ ఏ. రమేష్ వై. రామకృష్ణ ఆధ్వర్యంలో అపరిశుభ్రతను తొలగించారు, ఇదే కాక పట్టణం లోని సాయి నగర్, ఎర్రబల్లి, మన్నూరు, ఈ ప్రాంతాల్లో రోజువారీగా డోర్ టు డోర్ చెత్తను ఎప్పటికి అప్పుడు సేకరిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కొన్ని సంవత్సరాల నుండి అందుబాటులో ఉంటూ ఎప్పటికీ అప్పుడు అపరిశుభ్రత తొలగిస్తూ ప్రజల్లో మన్నులను పొందారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కార్మికులు సానిటరీ వర్కర్స్ పాల్గొన్నారు.

# అన్నమాచార్య యూనివర్సిటీని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి




రాజంపేట, మేజర్ న్యూస్: రాజంపేటలోని ఆకేపాడు క్రాస్ రోడ్ వద్ద ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్‌కి ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా విద్యార్థి సంఘాలు నేతలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షుడు నేతి నాగేశ్వర ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సర్వేపల్లి నరసింహులు మాట్లాడుతూ ప్రైవేట్ యూనివర్సిటీ సెక్షన్ 44 క్రింది ప్రభుత్వనికి ఉన్న ప్రత్యేక అధికారలను ఉపయోగించి ఆర్థిక అవకాతకాలు పడుతున్న ప్రస్తుత యాజమాన్యం అన్నమాచార్య ఎడ్యుకేషన్ ట్రస్ట్ పరిపాలనలో అనేక అక్రమాలకు పాల్పడుతుందని అధిక ఫీజులు ప్రభుత్వం నిర్ధారించిన దానికన్నా ఎక్కువగా తీసుకుంటున్నారు అదేవిధంగా ప్లేస్మెంట్ ట్రైనింగ్ పేరుతొ ఉచితంగా అందించాల్సిన ట్రైనింగ్ ను 15000 రూపాయలు వాసులు చేస్తున్నారాని ఎటువంటి రసీదు ఇవ్వకుండా కళాశాల ప్లేస్మెంట్ ట్రైనింగ్ ఆఫీసర్ శ్రీనివాసరావు కు ఫోన్ పే ద్వారా పంపాలని విద్యార్థులను ఒత్తిడి చేసి విద్యార్థులకు పరీక్షల సమయం దగ్గర పడుతున్న సందర్భంగా కళాశాల యాజమాన్యం శ్రీనివాస్ రావుని సస్పెండ్ చేసి విద్యార్థులను మరల అమౌంట్ కట్టాలని వేధిస్తున్నారు. అలా కట్టని యెడల విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇంటర్నల్ మార్క్స్ ఇవ్వమంటూ పరీక్షలకు హాజరు కానివ్వమని విద్యార్థులను భయభ్రాంతులను గురి చేస్తున్నారు. విద్యార్థుల తో అమానుషంగా ప్రవర్తిస్తున్న అన్నమాచార్య ఎడ్యుకేషన్ ట్రస్ట్ యాజమాన్య బాధితుల నుండి తొలగించి ప్రభుత్వము ఆధ్వర్యంలో నిర్వహించలని విజ్ఞప్తి చేస్తున్నాము. అదే విధంగా ఈ కళాశాలలో గత కాలంలో యాజమాన్యం ఒత్తిళ్లు తట్టుకోలేక అనేకమైన విద్యార్థులు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారు. కళాశాలకు సంబంధించిన హాస్టల్లో ఒక్కో విద్యార్థి నుంచి దాదాపుగా 80 వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. అన్నమాచార్య ఎడ్యుకేషన్ ట్రస్ట్ లో జరుగుతున్న అవకతవకలపై ఏసీబీ మరియు సిఐడి అధికారులచే విచారణ జరిపించాని విద్యార్థుల నుంచి వసూలు చేసిన రెండు కోట్ల 80 లక్షల ఫీజులను తిరిగి విద్యార్థులకు కాలేజీ ఫీజులో తగ్గించాలని ఈ కుంభకోణం వెనుక ఉన్న వ్యక్తులను తక్షణమే క్రిమినల్ కేస్ నమోదు చేయాలని అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో గతంలో జరిగిన ఆత్మహత్యల నీటిపై సమగ్ర విచారణ సిట్టింగ్ జడ్జితో జరిపించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిడిఎస్‌యూ జిల్లా నాయకులు రామ్ చరణ్ వెంకట మహేందర్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మదన్ మోహన్ రెడ్డి, సాయి చరణ్, శివశంకర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై అసత్య ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### - పోలీసులకు తెలుగు తమ్ముళ్ల ఫిర్యాదు



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే షాజహాన్ బాషాపై అవాస్తవాలు ప్రచారం చేయడం మదనపల్లి అభివృద్ధికి ఆటంకం కలిగించేలా ఉన్నాయని, అభిమానులు, నియోజకవర్గ ప్రజల మనోభావాలు దెబ్బతినేలా దుష్ప్రచారం చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని,తెలుగుదేశం ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించేలా ప్రేరేపిస్తున్న వైసిపి కోవర్టులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రెడ్డి రాయల్,గురునాథ్ యాదవ్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో తెలుగు తమ్ముళ్లు తాలూకా సర్కిల్ ఇన్స్పెక్టర్ కళా వెంకటరమణకు శుక్రవారం ఫిర్యాదు చేశారు.నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తున్న ఎమ్మెల్యేపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారని,ఇప్పటికైనా ఇలాంటి విధానాలు మానుకోవాలని హితవు పలికారు.ఇందుకు సానుకూలంగా స్పందించిన సీఐ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన కథనాలపై విచారణ జరిపించి కఠినచర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చలపతి,శివానంద నాయక్,జీవి నాయుడు,ఆన్సర్,పెద్ద సంఖ్యలో తెలుగు తమ్ముళ్లు పాల్గొన్నారు.

## కలికిరిలో ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు

### తాసిల్దార్ మహేశ్వరి బాయ్




కలికిరి మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారని తాసిల్దార్ మహేశ్వరి బాయ్ తెలిపారు. శుక్రవారం కలికిరి సచివాలయం 3 పరిధిలో తాసిల్దార్ మహేశ్వరి బాయ్, టిడిపి మండల అధ్యక్షుడు నిజాముద్దీన్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు ప్రారంభించారు.ఈ సందర్భంగా నిజాముద్దీన్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రీ సర్వేల పేరిట రైతులందరికీ భూతగాదాలు సృష్టించి రైతులను ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని, ఆ సమస్యలను పరిష్కరించడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరుగుతుందని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తాసిల్దార్ మహేశ్వరి బాయ్ మాట్లాడుతూ రైతుకు భూమికి,తండ్రి కొడుకులకు మధ్య ఉన్న అనుబంధం లాంటిదని, ఏ రైతు తమ భూమిని కోల్పోవడం ఒప్పుకోడని, ప్రతి రైతుకు మేము అండగా ఉండి ఎవరి భూమి వారికే ఉండే విధంగా శాశ్వత హక్కును కల్పిస్తామని హామీ ఇచ్చారు. గత రీ సర్వేలో తప్పులు దొర్లిన మాట వాస్తవమేనని ఆ తప్పులను ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా సరిచేసుకునే బాధ్యత మేమే తీసుకుని ప్రతి రైతుకు న్యాయం చేస్తామని తెలిపారు. శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు 29 అర్జీలు వచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ జయ ప్రకాష్, ఈవో అశోక్ సర్పంచ్ ఆర్ ఎల్లయ్య టిడిపి ఉపాధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, టిడిపి నాయకులు సనావుల్ల, వైజాగ్ భాషా, వీఆర్వోలు తదితర ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీలపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లాలో ఎస్సీ ఎస్టీలపై అన్యాయంగా దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా నిఘా మరియు పర్యవేక్షణ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలపై జరుగుతున్న దాడులు, అఘాయిత్యాల సమాచారాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే అణగారిన వర్గాలలో జరుగుతున్న అన్యాయాలపై రాజ్యాంగ విలువలు, హక్కులను కాపాడేందుకు కమిటీ సభ్యులు కృషి చేయాలని కోరారు. సమాజంలో ఏమి జరుగుతోంది ఎటువంటి అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలి అనే కేసుల పరిస్థితి తదితరాలపై కూడా కమిటీ సభ్యులు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. గత ప్రభుత్వంలో జరిగినట్లు ఈ ప్రభుత్వంలో ఎవరిపైనా ఎటువంటి దాడులు జరగవన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భూ సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించి బాధితులకు న్యాయం చేయడం జరుగుతుందన్నారు. రాయచోటి నియోజకవర్గంలోని వివిధ పాఠశాలను 3.60 కోట్ల నిధులతో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.

అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించి దళితులకు ఎక్కడా అన్యాయం చోటు చేసుకోకుండా చూడాలన్నారు. జిల్లాలో సామాజిక రుగ్మతలను సమూలంగా తొలగించడమే లక్ష్యంగా అధికారులు పారదర్శకంగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబందించిన కేసులలో బాధితులకు న్యాయంతో పాటు త్వరితగతిన పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. వారికి సంబంధించిన భూ సమస్యలు ఏమైనా ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిస్కరించాలని కమిటీ సభ్యులను ఆదేశించారు. దళితుల అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని రకాల అవకాశాలను కల్పిస్తోందని ఎక్కడ వారు అన్యాయానికి గురి కాకుండా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆవాంటోతో విశ్వం కళాశాల అవగాహన ఒప్పందం



కురబలకోట,మేజర్ న్యూస్ : అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాల మరియు ఆవాంటో (అబ్రాడ్ ఎడ్యుకేషన్) మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ ఒప్పందం విదేశీ విద్య అవకాశాలను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడంలో కీలకపాత్ర పోషించనుందిని విద్యార్థులు తమ విద్యా జీవితాన్ని మరింత పటిష్టం చేసుకునేందుకు,ప్రపంచ వ్యాప్త అనుభవాన్ని పొందేందుకు మరియు అంతర్జాతీయ విద్యా అవకాశాలను అన్వేషించేందుకు ఇది ఒక గొప్ప అవకాశంగా నిలుస్తుందని,ఆవాంటో సంస్థ ద్వారా విద్యార్థులు విదేశాలలో ఉన్న విశ్వవిద్యాలయాలపై సమాచారం,ప్రవేశ ప్రక్రియలపై మార్గదర్శకత్వం మరియు ఆర్థిక సహాయంపై అవగాహన పొందగలరని,తోఫల్ మరియు ఐల్ట్స్ శిక్షణ పూర్తి ఉచితంగా చివరి సంవత్సరం విద్యార్థులకు అందజేస్తారని,విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ ఈ ఒప్పందం ద్వారా తమ విద్యార్థులకు ఒక సుస్థిరమైన భవిష్యత్తు అందించడమే లక్ష్యంగా పెట్టుకుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆవాంటో జనరల్ మేనేజర్ టి.హేమ సాగర్,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి,ప్లేస్మెంట్ ఆఫీసర్ కేదార్ గౌరవ్ పాల్గొన్నారు.

# రెవిన్యూ సదస్సులో16 సమస్యలు



తంబళ్లపల్లె,మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండలం ఎద్దుల వారి పల్లె సచివాలయంలో శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సులో 16 సమస్యలు తమ దృష్టికి వచ్చినట్లు తాసిల్దారు హరిప్రసాద్ తెలిపారు. ఉదయం 9 గంటలకే విఆర్ఓ వెంకటేష్ ఆధ్వర్యంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ , తాసిల్దార్ హరి ప్రసాద్ లు హాజరై సమస్యల కోసం ఎదురు చూడ సాగారు.గ్రామ సభకు పంచాయతీ పరిధిలోని రైతులు కేవలం ఐదు రెవెన్యూ సమస్యలు తీసుకురాగా పలు రకాల పెన్షన్ల కోసం 11 మంది లబ్ధిదారులు ఫిర్యాదు చేశారు. రెవిన్యూ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని తాసిల్దార్ హామీ ఇవ్వగా పెన్షన్లు పంపిణీకి సహకరిస్తామన్నారు. ఎద్దుల వారి పల్లె పంచాయతీలో భూముల రీ సర్వే చెయ్యకపోవడంతో సమస్యలు రాలేదని అధికారులు చెప్పుకొచ్చారు. మధ్యాహ్నం నుండి రెవిన్యూ సదస్సు రైతులు లేక వెలవెల పోయింది. ఈ రెవెన్యూ సదస్సులో డిటి రవీంద్ర, సర్వేయర్ నరేంద్ర, దేవాదాయ శాఖ రికార్డ్ అసిస్టెంట్ కొండకిట్ట, ఫారెస్ట్ అధికారి రామరాజు,ఎంఈఓ సురేష్, వీఆర్ఏలు, రైతులు పాల్గొన్నారు.

# బాబాసాహెబ్ అంబేద్కర్ చిరంజీవి



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ అణగారిన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిరస్మరణీయుడని ఎమ్మార్పీఎస్ తంబళ్లపల్లె ఇంచార్జ్ వేటా మల్లికార్జున కొనియాడారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూజలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ మన మధ్య లేకపోయినా ఆయన ఆశయాలు ప్రతి నిరుపేద గుండెల్లో నిలిచిపోయాయని నేటి సమాజానికి ఆయన స్ఫూర్తి ప్రదాత గా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఏవో థామస్ రాజా,ఈఓ ఆర్ డి దిలీప్ కుమార్,సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ నాయక్, జూనియర్ అసిస్టెంట్ సురేంద్ర, కార్యదర్శి భాస్కర్ రెడ్డి, టిడిపి తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నరసింహులు, గట్టుమీద శంకర్ రెడ్డి, బీసీ నాయకుడు మల్లికార్జున, పద్మావతి, ఖయూం, శ్రీనివాసులు, దళిత నాయకుడు రెడ్డప్ప, సుధాకర, అధికారులు , నాయకులు పాల్గొన్నారు.

# రాజగుంటలో రెవెన్యూ సదస్సు



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాజు గుంట గ్రామంలో సర్పంచ్ గుత్తి నరసింహా అధ్యక్షతన రెవిన్యూ సదస్సు ప్రారంభమైనది రెవెన్యూ సదస్సులో ప్రజలు తమ సమస్యలను విన్నవించు కోవడానికి భారీగా తరలివచ్చి అర్జీలు రూపంలో సమర్పించారు 69 అర్జీలు వచ్చినట్లు తెలియజేశారురెవెన్యూ స్పెషల్ ఆఫీసర్ గురు ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేతకు ప్రతి రెవెన్యూ గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఆ గ్రామానికి వచ్చినప్పుడు ముందుగానే రెవెన్యూ సదస్సు జరిగే విషయాన్ని గ్రామ ప్రజలకు తెలియజేయాలని రెవెన్యూ కు సంబంధించి ఎలాంటి సమస్యనైనా సరే పరిష్కరించడానికి తమ సిబ్బంది సిద్ధంగా ఉన్నారని ఆయన తెలియజేశారు తాసిల్దార్ మోహనకృష్ణ మాట్లాడు తూ భూములు ఆన్లైన్ ఎఫ్ లైన్ రేషన్ కార్డుల అర్జీలు వచ్చాయని కచ్చితంగా నిర్ణీత టైం లోని సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తామని అన్నారు సర్పంచ్ నరసింహా మాట్లాడుతూ ఉమ్మడి కూటమి ప్రభుత్వం ప్రజల వద్దకే రెవెన్యూ శాఖ అన్న రీతిలో తాసిల్దారు నుండి క్రింది స్థాయి సిబ్బంది అందరూ కూడా ఆ గ్రామంలో ఉండి సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తారని చేయాలని ప్రజలను ఇబ్బంది కలిగించవద్దని ఆయన కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమణయ్య సీనియర్ అసిస్టెంట్ రాంబాబు మండల సర్వేయర్ కంప్యూటర్ ఆపరేటర్ శీను వీఆర్వో భాస్కర్ ఉదయ్ చంద్రశేఖర్ రెడ్డి వెల్ఫేర్ అసిస్టెంట్ మనీ పాల్గొన్నారు

# ఆకేపాటి 22వ తిరుమల పాదయాత్ర, గజమాలతో స్వాగతం పలికిన కొరముట్ల



రైల్వే కోడూరు (రూరల్) మేజర్ న్యూస్.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి 22వ తిరుమల మహా పాదయాత్ర ప్రారంభం సందర్భంగా శుక్రవారం రైల్వే కోడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మధ్యాహ్నం వారికి శాలువాతో సన్మానించారు. అనంతరం అక్కడ విచ్చేసిన భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం నిర్వహించిన అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డిని గజమాలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో రైల్వే కోడూరు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, పుల్లంపేట జడ్పిటిసి, రామ్నాథం, విజయ్ కుమార్ రెడ్డి, నగిరిపాడు శివారెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు భారీస్థాయిలో పాల్గొన్నారు.

# నేడు శ్రీసుబ్రహ్మణ్య స్వామి ఆలయ నాలుగో వార్షికోత్సవం

మదనపల్లె, మేజర్ న్యూస్ : నిమ్మనపల్లి రోడ్డులోని,ఆర్ఎస్ నగర్ నందు వెలసన శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్య స్వామి దేవస్థానం చతుర్థి వార్షికోత్సవం సందర్భంగా అనేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ధర్మకర్తలు అనురాధ,రాచపల్లి సుబ్రమణ్యం తెలిపారు.ఈ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆలయంలో అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.శనివారం నిర్వహించే కార్యక్రమాలను ధర్మకర్తలు అనురాధ,రాచపల్లి సుబ్రహ్మణ్యం భక్తులకు తెలియజేశారు.మదనపల్లి పరిసర ప్రాంతాల్లో సుబ్రమణ్య స్వామి దేవస్థానం లేకపోవడంతో నాలుగేళ్ల కిందట ఎంతో వైభవంగా అనురాధ,సుబ్రమణ్యం దంపతులు ఆలయాన్ని నిర్మించారు. మూడేళ్లుగా ఈ ఆలయంలో విశేషంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నాలుగో వార్షికోత్సవం సందర్భంగా శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీసుబ్రమణ్య స్వామి ఆలయంలో ఉదయం నుండి రాత్రి వరకు అనేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎంతో అద్భుతంగా రాజగోపరాన్ని నిర్మించి ప్రారంభించ నున్నారు. ఉదయం 8.50 గంటలకు వేలాయుధ స్థానము, ప్రాకారోత్సవం, మహా కళ్యాణం,అన్న ప్రసాదం,అన్నదానం నిర్వహించ నున్నారు. రాజగోపుర కలశాస్థాపన, కుంభా భిషేకం వైభవంగా నిర్వహిస్తు న్నట్లు ధర్మకర్తలు తెలియజేశారు. ఎంతో వైభవంగా నిర్వహించే ఈ పూజా కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విన్నవించారు.

# భారత రాజ్యాంగ రూపశిల్పి బాబాసాహెబ్ అంబేద్కర్



నిమ్మనపల్లె,మేజర్ న్యూస్ : భారతదేశానికి అతి గొప్ప రాజ్యాంగాన్ని అందిం చిన మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని తెలుగు దేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం నిమ్మనపల్లిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులపాటు వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి భారతదేశానికి అతిపెద్ద రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు. భారత తొలి న్యాయశాఖ మంత్రి గా దేశ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కితాబునిచ్చారు.ఆ మహనీయుని అడుగుజాడల్లో నడిచి, ఆయన సాధన కోసం పనిచేద్దామని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సహదేవ, జయన్న, ఎర్రయ్య, లక్ష్మన్న, ముబారక్, బాషా, మల్లయ్య పాల్గొన్నారు.

# చిట్వేలి లో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా పూలమాలలు వేసి ఉమ్మడి కూటమి నాయకులు నివాళులు అర్పించడం జరిగింది వారు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత అని నీతి నిజాయితీ కు ఆయన మారుపేరని అన్న గారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ఆశాజ్యోతి అని అంబేద్కర్ గొప్ప మేధావిగా వాళ్ళు కీర్తించారు ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మండల అధ్యక్షురాలు ఆదిలక్ష్మమ్మ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పెంచలయ్య క్రిస్టియన్ మైనారిటీసెల్ అధ్యక్షులు అద్భుత కుమార్ కేఎస్ అగ్రహారం మాజీ సర్పంచ్ శేషయ్య రిటైర్ ఉపాధ్యాయులు అంజన్న కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా స్పందన లేని రెవెన్యూ సదస్సు



వీరబల్లి, మేజర్ న్యూస్ మండలంలో శుక్రవారం నుండి ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు ప్రజా స్పందనకరువైది. మొదటగా గడికోట సచివాలయం వద్ద రెవిన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో సదస్సును, ప్రారంభించడం జరిగింది. ఈ సదస్సుకు పెద్దగా జనాలు ఎవరు రాకపోవడంతో దీంతో ప్రజా స్పందన కరువైంది. వచ్చిన జనాలు తమ భూ సమస్యలపై ఫిర్యాదులు ఇచ్చి మధ్యాహ్న సమయానికి తిరిగి వెళ్ళిపోయారు. అధికారులు మాత్రం సాయంకాలం ఐదు వరకు ప్రజల రాక కొరకు ఎదురుచూస్తూ తమ విధులు నిర్వహించారు. ఈ సదస్సు కార్యక్రమం మండల తాసిల్దార్ శ్రావణి ఆధ్వర్యం లో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుని మృతి ఘటనలో హెడ్మాస్టర్, ఉపాధ్యాయుడు సస్పెన్షన్

రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: రాయచోటి కొత్తపల్లిలోని జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షబ్బీర్ అహ్మద్, మరో ఉపాధ్యాయుడు వెంకట్రాంరెడ్డి లను సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం ఆర్జెడి శ్యాముల్ ఆదేశాల మేరకు వారిద్దరిని సస్పెన్షన్ చేసినట్లు డీఈవో సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఈనెల నాలుగో తేదీన ఉర్దూ ఉన్నత పాఠశాలలో ముగ్గురు విద్యార్థులు ఉపాధ్యాయుడు ఏజాస్ అహ్మద్ ను కొట్టి చంపిన సంఘటనపై విద్యాశాఖ ఉన్నతాధికారుల కమిటీ విచారణ చేపట్టిందన్నారు. విచారణ ఆధారంగా దాడి జరిగిన సమయంలో తరగతి గదిలో ఉండాల్సిన వెంకటరామిరెడ్డి అక్కడ లేకపోవడంతోనే ఈ సంఘటన చోటుచేసుకుందని విచారణలో తెలిందన్నారు. సంఘటన విషయంలో నిర్లక్ష్యం వహించిన ప్రధానోపాధ్యాయుడు షబ్బీర్ అహ్మద్ పైన కూడా ఆర్జెడి ఆదేశాల మేరకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

# మత విద్వేషాలు తగదు

రాయచోటి రూరల్ మేజర్ న్యూస్: రాయచోటిలో బుధవారం రాత్రి నుండి హిందూ, ముస్లిం సోదరుల మధ్య మనస్పర్థలు ఏర్పడడం చాలా దురదృష్టకరమని అన్నమయ్య డిసిసి మైనార్టీ అధ్యక్షుడు ఆడిటర్ మన్సూర్ అలీఖాన్ అన్నారు. మతోన్మాదులు ఆదేశాలతోనే అన్ని రాష్ట్రాలలో తమ స్వార్థ ప్రయోజనాలు, అధికారం కోసం మత విద్వేషాలు రెచ్చగొడుతూ ప్రజల హక్కులను కాలరాస్తుందని అటువంటి కుటీల ప్రయత్నాలను అడ్డుకోవడానికి అన్ని వర్గాల ప్రజలు ఒకటై మతోన్మాదుల కు బుద్ధి చెప్పాలని ఆయన పిలుపు నిచ్చారు. రాయచోటి నియోజకవర్గం కులాలకు, మతాలకు, సాంప్రదాయాలకు, అతీతంగా హిందు, ముస్లిం సోదరులు భాయి భాయి గా కలిసి మెలిసి జీవనం కొనసాగిస్తున్నారని ప్రశాంతమైన పచ్చని ప్రాంతంలో రెండు మతాల మధ్య చిచ్చు పెట్టడం తగదని ఆడిటర్ మనస్సూర్ అన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. బిజెపి ఎస్సీ మోర్చా కడప జిల్లా కోడుమూర్తి శ్రీరాములు మాట్లాడుతూ. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాతగా పేరుగాంచిన అంబేద్కర్ భారతమాత కన్న బిడ్డలలో సుప్రసిద్ధుడు. అంబేద్కర్ నిరుపేద కుటుంబంలో పుట్టి, తన ప్రజ్ఞా వైభవాలతో, స్వయం కృషితో, అత్యుత్తమ స్థానాన్ని అలంకరించిన మహామనీషి, గొప్ప మానవతావాది, మహోన్నత విద్యావేత్త, మేధావి, తాత్త్వికుడు, గొప్ప దేశభక్తుడు. ప్రపంచ రాజ్యాంగ చరిత్రలన్నింటినీ ఆవలోకించి, భారతదేశమునకు అత్యుత్తమంగా రాజ్యాంగ చరిత్రను రచించిన మహనీయుడు. దేశంలో అణగారిన షెడ్యూల్డు కేస్టు, షెడ్యూల్డు ట్రైబుల హక్కుల పోరాటంలో ముందుండి, వారి హక్కులకు భద్రత కల్పించిన డాక్టర్ బాబాసాహెబ్‌కి ఘన నివ్వాలని అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.నవీన్ ఎమ్మార్పీఎస్ లీడర్ బోనం గంగాధర్ సాకే రామచంద్ర కే బి హరి ఈ కార్యక్రమంలో వివిధ నాయకులు పాల్గొన్నారు.

## ఉయ్యాలవాడ విగ్రహా ఏర్పాటుకు ఆర్థిక సాయం



పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలో రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో త్వరలో ఏర్పాటు చేసే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఏర్పాటుకు కోకటం బయపురెడ్డి వేముల జడ్పిటిసి తనవంతు ఆర్థిక సహాయాన్ని అందించినట్లు రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి పేర్కొన్నారు .ఈ సందర్భంగా బుధవారం కోకటం బయపురెడ్డి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జ్ఞాపికను ఆయన అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందులలో ఉయ్యాలవాడ విగ్రహానికి ఆర్థిక సహాయాన్ని అందించే రెడ్డి కమ్యూనిటీ దాతలు ముందుకు రావాలని కోరారు. ఇంతవరకు పులివెందులలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహం లేదని ప్రస్తుతం ఆ ఏర్పాట్లలో ఉన్నామన్నారు. త్వరలోనే ఘనంగా ఉయ్యాలవాడ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కమ్యూనిటీ నాయకులు రాష్ట్ర అధ్యక్షులు యరపరెడ్డి సురేందర్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట సర్వోత్తమ్ రెడ్డి, రాయలసీమ కన్వీనర్ చప్పిడి జగదీశ్వర్ రెడ్డి రామిరెడ్డిరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కలసపాడు ఎస్ ఐగా ఘన మద్దిలేటి

కలసపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు పోలీస్ స్టేషన్ నందు శుక్రవారం ఉదయం సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఎస్సై ఘన మద్దిలేటి. గతంలో ఆయన మైదుకూరులో ఎస్ఐగా పనిచేస్తూ ఇటీవల బదిలీపై కలసపాడుకు వచ్చారు. కలసపాడులో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ చిరంజీవిని ,మైదుకూరు కు బదిలీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై ఘన మద్దిలేటి మాట్లాడుతూ మండలంలోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు ప్రతి ఒక్కరూ సహకారములతో మండల పరిధిలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏలాంటి అవాంఛనీయ సంఘటనకు తావు లేకుండా గట్టి చర్యలు తీసుకొవడం జరుగు తుందని అయన తెలిపారు.మండలం లోని అన్ని వర్గాల ప్రజలు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.

# చుక్కల భూములు సాగులో లేకుండా రిజిస్ట్రేషన్ చేసిన భూములను రద్దు చేయాలి



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని చిలమకూరు రెవెన్యూ గ్రామంలో గత తాసిల్దార్లు చుక్కల భూములను చట్టాన్ని ఉల్లంఘించి సాగులో లేని భూములకు రిజిస్ట్రేషన్ చేసినారు అటువంటి భూములను రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి అన్వేష్ డిమాండ్ చేశారు.శుక్రవారం డిప్యూటీ తాహాశీల్దారు యామిని కి చిలమకూరు రెవెన్యూ గ్రామంలో చుక్కల భూములు ప్రభుత్వ చట్టపకారం 12 సంవత్సరాలు భూమిమీద పంట వేసి సాగులో ఉన్న భూములకు మాత్రమే డాట్ ల్యాండ్ 22 ఏ కింద క్రింద రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించారు చిలమకూరు రెవెన్యూ పొలం సర్వేనెంబర్ 700 701 చుక్కల భూములు కేవలం అడంగల్ లో నమోదు చేసుకొని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు అదేవిధంగా పకీర రెడ్డి కుమారులు ప్రభుత్వ భూమికి అనాహురులు సర్వే నెంబర్ 1498 304 -2 996-5 700-2 700-1 700-3 976 820 821 తదితర నెంబర్లు లలో పక్కిరా రెడ్డి కరణం పని చేస్తూ వారి కుమారులకు వారి కుటుంబ సభ్యులకు చుక్కల భూములు డీకేటి ప్రభుత్వ భూములు అడంగల్ నమోదు చేయించారు కానీ ఒక ఎకరం కూడా ఇప్పటి వరకు సాగు చేయలేదు పంటలు వేయలేదు ఆ భూమి కూడా బండరాయి అటువంటి భూములను అడంగల్ లో నమోదు చేసుకున్నారు ఎకరం కోట్ల రూపాయలు విలువైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలన్నారు గతంలో పనిచేసిన తాహాశీల్దార్లతో లాలూచీపడి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు వాస్తవానికి ప్రభుత్వ నిబంధనలు చుక్కల భూముల్లో 12 సంవత్సరాలు సాగులో వివిధ పంటలు వేసి ఉండాలని నిబంధనలు ఉన్నాయి అ నిబంధనలను ఉల్లంఘించి పంటలు వేయకపోయినా రిజిస్ట్రేషన్ చేయించుకున్నరు భూముల తో పాటు మరికొన్ని డికెటి ప్రభుత్వ భూములు పొందారు అర్హులు కాదు కాబట్టి ప్రభుత్వ భూములను రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల రెవెన్యూ ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోతాం అని తెలిపారు గత 40 సంవత్సరాల నుంచి చిలమకూరు ఎస్టీ యానాది కుటుంబాలు కు ప్రభుత్వం సర్వే నెంబర్ 700 - 2%ఎ% లొఇచ్చిన పట్టాలు గృహాలు నిర్మించుకొని నివాసం ఉన్నారు నివాసం ఉన్న ఇండ్లను కూడా పకీర రెడ్డి కుమారులు దౌర్జన్యంగా యానాదుల భూమి ఆక్రమించారు అదేవిధంగా ఇండ్లు కట్టుకోకుండా ఆపేసినారు మరిన్ని బేస్ మట్టాలు ఇల్లు కట్టుకోకుండా ఆగిపోయాయి ప్రభుత్వం ఇచ్చిన లెట్రిన్లు బాతురూములు కూడా దౌర్జన్యంగా ఆపేసినారు తప్పుడు పద్ధతిలో వారి కుటుంబ సభ్యుల పేర్లతోనే కమలాపురం కోర్టుకు వెళ్లారు సర్వే నెంబర్700- 2%ఎ% ప్రభుత్వ భూమి 2- 44 సెంట్లు కొలతలు వేయాలని ప్రభుత్వ మండల సర్వేర్లు వచ్చిన వారిని కొలతలు వేయకుండా అడ్డుపడి వెనక్కి పంపించారని అన్నారు. చప్పిడి పక్కిరా రెడ్డి కుమారుడు ప్రతాపరెడ్డి పైన వెంటనే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రకృతి వ్యవసాయంతో - కలిసి వచ్చిన జిల్లా సిరికల్చర్ అధికారులు



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని చిన్నకూడల గ్రామపంచాయతీలో కడప జిల్లా డిస్టిక్ సిరికల్చర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ గ్రామపంచాయతీలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను మీరు ఏ విధంగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారని అడిగి తెలుసుకుందాం అన్నారు. అలాగే రసాయన వ్యవసాయాన్ని తగ్గించి పకృతి వ్యవసాయ పద్ధతిలో ఘన ద్రవ జీవామృతాలతో వ్యవసాయంలో భాగంగా సిరికల్చర్ ప్రకృతి వ్యవసాయంలో చేయడం వల్ల తక్కువ సమయంలో సంవత్సరానికి 5 6 పంటలను తీసుకుని రైతు అదికంగా ఆదాయాన్ని పొందవచ్చని ప్రతిసారి రైతు పంటను పెట్టవలసిన అవసరం లేదని ఒక్కసారి మొక్క పెట్టినట్లయితే 25 సంవత్సరాలు నిరంతరం నెల ఆదాయాన్ని చూడవచ్చని మార్కెటింగ్ కూడ గవర్నమెంట్ తీసుకుని రైతు ఖాతాలోకి అమౌంట్ జమ చేస్తాదని వారు అన్నారు. తక్కువ శ్రమ ఎక్కువ ఫలితం పొందవచ్చని అదేవిధంగా ప్రకృతి వ్యవసాయంతో ఈ పంటలు పండించినట్లయితే మంచి దిగుబడి నాణ్యమైన పంటలు తీసుకుని అధిక ఆదాయాన్ని పొందవచ్చని ఆయన అన్నారు. ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానములు ఘనజీవామృతాన్ని 100 కేజీల పేడ రెండు కేజీల బెల్లం రెండు కేజీల పప్పు దినుసుల పిండి గుప్పెడు పుట్ట మట్టి పది లీటర్ల మూత్రంతో అక్కడే డెమో చేసి చూపించడం జరిగిందన్నారు. పంట పెట్టిన ఫస్ట్ దశలో పురుగు గుడ్లను నివారించడానికి నీమాస్త్రం తయారు చేయించడం జరిగిందన్నారు.అదేవిధంగా జీవామృతం డెమో చేసి చూపించడం జరిగింది అని అన్నారు. గ్రామంలో పకృతి వ్యవసాయం చేస్తున్న రైతులందరూ కూడా ఈ పద్ధతులను మేము చేస్తున్నాము అని రైతులు అన్నారు.మంచి పంటలు పండి అధిక దిగు వస్తుందని అన్నారు.ఏఆర్ఎన్ దీక్షిత్ డిస్టిక్ సిరికల్చర్ ఆఫీసర్ మాట్లాడుతూ అదేవిధంగా మల్బరీ తోటలు పెంచడానికి రైతులందరూ కూడా ముందుకు రావాలని ముందుకొచ్చిన ప్రతి రైతుకు మేము ముందుండి మీకు తోటలు పెంచడంలో గాని పంటలు పండించే టప్పుడు ఏదైనా సమస్యలు వచ్చిన కానీ ఆఫీసర్స్ మీ ఇంటి దగ్గరికి వచ్చి రైతులకు తెలియజేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ శ్రీనివాసరెడ్డి, డి ఓ ఏఎస్ఓవిజయభాస్కర్ ఏఎస్ఓవిజయభాస్కర్ రెడ్డి, టీఓ జగన్నాథ్ రెడ్డి, రసూల్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మాస్టర్ టైలర్ భాస్కర్ రెడ్డి, ఎన్ఎఫ్ఏ నరసింహారెడ్డి, పి ఆర్ పి జయ నాయక్, ఐ సి ఆర్ పి యశోద, జయలక్ష్మి, కాసింబీ,అరుణ, ఎస్పీఎం షాప్ యజమాని ఉదయ్ కృష్ణారెడ్డి రైతులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు కల్పించిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

### టిడిపి ఎస్సీ సెల్ తొండూరు మండల అధ్యక్షులు మిద్దె మురళి

తొండూరు, మేజర్‌న్యూస్ : పులివెందుల పాత బస్టాండ్ వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆయ న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సం దర్భంగా మిద్దె. మురళి మాట్లాడు తూ భారత స్వాతంత్రం వచ్చిన తర్వాత గాంధీ గారు ఇన్కమ్ టా క్స్ కట్టిన వారికే ఓటు హక్కు ఉం డాలి అని తీర్మానం చేసినప్పుడు ఆ తీర్మానాన్ని వ్యతిరేకించి న అంబేద్కర్ ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి పన్నుల రూపంలో టాక్స్ చెల్లించుతున్నప్పుడు వ్యాపార స్తులకు మాత్రమే ఓటు హక్కు ఎలా ఉంటుంది అని అంబేద్కర్ గారు వ్యతిరేకిం చారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కలిగి ఉండాలని బాబా సాహెబ్ అంబేద్కర్ పార్లమెంట్లో తీర్మానం చేశారు. ఇప్పుడు మన దగ్గర ఓటు హక్కు ఉన్నది అంటే అంబేద్కర్ గారి పుణ్యమే ఇప్పుడు రాజకీయ పార్టీలు పెట్టిన ప్రతి ఒక్క రాజకీయ పార్టీ నాయకులు ప్రతి ఒక్కరి ఇంటి దగ్గరికి వస్తున్నా రు అంటే అది ఓటు హక్కు ఉన్నందునే అని ప్రజలు తెలుసుకోవాలి ఇలా చెప్పుకుంటూ పోతే అంబేద్కర్ సాధించిన విజయాలు ఎన్నో ఉన్నాయి అని వారు అన్నా రు. ఈ కార్యక్రమంలో మిద్దె వేణుగోపాల్ జంగం బాల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు వెలుగు ఆఫీసులో జాబ్ మేళా

వేంపల్లె, మేజర్‌న్యూస్:స్థానిక వెలుగు కార్యాలయంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జాబ్ శనివారం మేళాను నిర్వహిస్తున్నట్లు జెసిఓ చంద్రబాబు, చంద్రశేఖర్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డ్కేషన్ కంపెనీ, ఎల్ ఎంఎస్ కార్పొరేట్ కంపెనీ, వికెబిఎస్ ఇంజనీరింగ్ కంపెనీ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. వెల్డర్, హెల్పర్, పిట్టర్, ఆపరేటర్ లకు ఉద్యోగ అవకాశాలు ఉన్నట్లు చెప్పారు. పదో తరగతి, ఇంటర్, డిప్లమా, డిగ్రీ చదివిన నిరుద్యోగులు జాబ్ మేళాకు హాజరు కావాలని కోరారు. 18 నుండి 30 సంవత్సరాలు వయస్సు ఉన్న నిరుద్యోగులు హాజరు కావచ్చు అన్నారు. ఎంపిడిఓ కార్యాలయం సమీపంలో ఉన్న వెలుగు కార్యాలయంలో శనివారం ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాబట్టి నిరుద్యోగులు ఆధార్ కార్డుతో పాటు సర్టిఫికెట్లు తీసుకొని రావాలని కోరారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి-సిపిఎం



పోరుమామిళ్ల, మేజర్ న్యూస్: పోరుమామిళ్ల పట్టణంలో ఘనంగా అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాన్ని సిపిఎం పోరుమామిళ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యన్.భైరవప్రసాదు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, సమాన హక్కులకై పోరాడి భారత రాజ్యాంగాన్ని నిర్మించిన స్వాతంత్ర సమరయోధుడు అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. దేశవ్యాప్తంగా ప్రతి రాజకీయ పార్టీ మరియు ప్రతి పౌరుడు అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చాలని, ఆయన ఆశయాలు నెరవేర్చినప్పుడే అంబేద్కర్ కు నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామని ఆయన పేర్కొన్నారు. అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగాన్ని బిజెపి ప్రభుత్వం అయిన మోడీ సర్కార్ తుంగలో తొక్కి వేయడమనేది దుర్మార్గమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల సిపిఎం మండల నాయకులు మల్లికార్జున చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ మహాపరినిర్వాన్ దిన నిర్వహణ




పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల జెఎన్‌టియు కళాశాలలో భారత రత్న డాక్టర్ అంబేద్కర్ 69వ మహా పరినిర్వాన్ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విష్ణువర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శేషమహేశ్వరమ్మ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్. భారత దేశానికి చేసిన సేవలని కొనియాడారు. విద్యద్వారా ఒక వ్యక్తి ఎన్ని అద్భుతాలు చేయవచ్చో, దేశానికి సేవ చేయవచ్చో అనడానికి ఆయన మంచి ఉదాహరణ అని చెప్పారు. అనేక ఆర్థిక సంస్కారణాలలో,విద్య అభివృద్ధిలో ,హక్కుల రూపాకల్పనలో, స్త్రీల, నిమ్న వర్గాల వారి అభ్యున్నతిలో ,రాజ్యాంగ రూపాకల్పనలో ఆయన పాత్ర చిరస్మరణీయమని చెప్పారు. వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప విద్యా వేత్త అని రాజ్యాంగ రచనలో ఆయన పాత్ర గొప్పదని, విద్యార్దులు,చదువులో ,క్రమశిక్షణలో వ్యక్తిత్వంలో ఆయనను మాదిరిగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళి, డాక్టర్ సాంబయ్య తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ఆశా జ్యోతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్‌కి ఘన నివాళులు

సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణం లోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సర్కిల్ యందు గల డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్బంగా భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న, అన్ని వర్గాల ఆశా జ్యోతి, సమస్థ మానవాళికి మార్గ నిర్దేశకులు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలల తో ఎం ఆర్ పి యస్ నాయకులు కాళ్ళ భాస్కర్, మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ నాయకులు రామక్రిష్ణ, రవీంద్ర, హరినాథ్,మునిబాబు,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజులు ఘనంగా నివాళులార్పించారు.

## సర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల రంగసముద్రం పంచాయతీ రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. ప్రస్తుతం ఆయన చికిత్స పొందుతూ విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ డీసీ గోవింద రెడ్డి సర్పంచ్ ను పరామర్శించి, అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజశేఖర్, మాజీ ఉప సర్పంచ్ రాళ్లపల్లి నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి నారాయణరెడ్డి, రాజీవ్ భాష, ఉప సర్పంచ్ రవి చంద్రారెడ్డి, పుల్లారెడ్డి,ఎంపీటీసీ మా పీరా, మాల కొండయ్య, వార్డు నెంబర్ తులసి సురేష్, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి




తొండూరు,మేజర్‌న్యూస్: రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రామచంద్రుడు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తిమ్మాపురంలో రెవెన్యూ సదస్సును ప్రారంభించారు. ఆయన రికార్డులను పరిశీలించారు. ఈ సంధర్బంగా ఆయన రైతులతో మాట్లాడుతూ పంచాయతీల్లో రెవెన్యూ సదస్సు ను జరుపడం వల్ల ప్రజలు, రైతులు వారికి సంబంధించిన భూ సమస్యలులను పరిష్కరించుకోనెందుకు మంచి అవకాశం మన్నారు. ప్రజల వద్ద నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించే విధంగా సిబ్బంది ప్రయత్నించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణారెడ్డి రీసర్వే డిటీ ఇ రాజేశ్వరి మండల సర్వేలు రాఘవేంద్ర వీఆర్వో నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ సృష్టికర్త బి.ఆర్ అంబేద్కర్

### అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించడం జరిగినది. ముత్యాల ప్రసాద్ రావు మాట్లాడుతూ దేశ ప్రజలందరూ ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని, ఈ దేశానికి రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్ అని ఆయనను కొనియాడారు .ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సభ్యులు గంగన్న , ఫణి రావు,గంప శ్రీనివాస్.,శ్రీనివాస్ రెడ్డి, దళిత నాయకులు బండి ఓబులేసు, రామయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు మల్లికార్జున, బాబు, చిన్న రాయుడు, గురయ్యా, రాజశేఖర్, ప్రజా సంఘనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అందరి వాడు

### పులివెందుల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మూలంరెడ్డి ధృవకుమార్ రెడ్డి



పులివెందుల,మేజర్‌న్యూస్ : రాజ్యాంగ పరిరక్షణ నేడు ప్రతి భారతీయుని కర్తవ్యమని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలం రెడ్డి ధృవ కుమార్ రెడ్డి, పులివెందుల మండల అధ్యక్షులు తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం పులివెందుల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో స్వర్గీయ అంబేద్కర్ 68 వ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధృవకుమార్ రెడ్డి ,అనిల్ కుమార్ రెడ్డి లు మాట్లాడుతూ స్వయం కృషి, స్వీయ ప్రతిభ కు అంబేద్కర్ నిలువెత్తు నిదర్శనమని, కుల వ్యవస్థ నిర్మూలన కోసం జీవితాంతం కృషి చేశారని, తాను స్వయంగా శారదా కబీర్ అనే బ్రాహ్మణ స్త్రీని రెండవ వివాహం చేసుకొని కులాంతర వివాహాలను ప్రోత్సహించారు. అంబేద్కర్ అందరి వాడు.కానీ కొందరు ఆయనను కొందరి వాడుగా చిత్రీకరించారని ధృవకుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శంకర్ రెడ్డి, వినోద్ కుమార్ రెడ్డి,తువ్వపల్లి రాజారెడ్డి, గుండ్రెడ్డి దీక్షిత్ రెడ్డి,ప్రసాద్ యాదవ్,సాయి కుమార్ తదితరులున్నారు.

## ప్రజల ఆశాజ్యోతి దళితుల ముద్దుబిడ్డ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్




పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: ప్రజల ఆశాజ్యోతి దళితుల ముద్దుబిడ్డ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాతగా భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాపితం చేసిన మహోన్నత కీర్తి శిఖరం భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వేంపల్లె మండల పరిశీలకులు టీడీపీ సీనియర్ నేత అజ్జుగుట్ట రఘునాథరెడ్డి , తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆ మహనీయునికి ఘననివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ నికే విలువలను తేస్తూ భారత రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల 11 నెలల 8 రోజులలో వివిధదేశాల చట్టాలను చూసి భారతదేశ కోసం ప్రత్యేకమైన రాజ్యాంగాన్ని రచించి భారత దేశ ప్రజల కోసంఅంకితం ఇచ్చిన మహనీయుడు దళిత జాతిలో పుట్టిన ముద్దుబిడ్డ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ని ప్రత్యేకంగా దళితుల హక్కుల కోసం దళితుల జీవన విధి విధానాల కోసం చట్టాలను భారత రాజ్యాంగంలో రక్షించడం జరిగిందని ఆహక్కులను కొంతమంది అగ్రవర్ణాలు ఆ హక్కులను కాలరాస్తున్నారని దళితులపై దాడులు దేశవ్యాప్తంగా ఎక్కువ జరుగుతున్నాయని దళిత మహిళల పట్ల చాలామంది అసభ్యకరంగా ప్రవర్తించడం జరుగుతుందని ఇప్పటికీ అంటరానితనాన్ని చాలా ప్రాంతాలలో పల్లెలలో చూపుతున్నారని ఈ విషయాలపై ప్రభుత్వ ఉన్నత అధికారులు చూపాలని చొరవ చూపాలని దళితుల అభ్యున్నతికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని శాశ్విత పేదరికనిర్మూలన లేకుండా చెయ్యాలని ఈ సందర్భంగా ప్రభుత్వాలను కోరడమైందని ఈ సందర్భంగా తెలియజేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన మరణాన్ని తలచుకొని ఆయనకుఘన నివాళి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రధాన మంత్రి ఫసల్ బీమా పొందెందుకు రైతులు పంటల బీమాకు దరఖాస్తు చేసుకోండి

### లింగాల మండల వ్యవసాయ అధికారి రమేష్

లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని పొందేందుకు రైతులు ప్రీమియం చెల్లించుకోవాలని లింగాల మండల వ్యవసాయధికారి రమేష్ రైతులను కోరారు. ఈ సందర్బంగా వ్యవసాయ అధికారి రమేష్, మాట్లాడుతూ కోమన్నోతల , మురారిచింతల రైతు సేవ కేంద్రాలను సందర్శించి అక్కడ ఇన్సూరెన్స్ కట్టుకోవడానికి రైతులకు అందిస్తున్న క్రాప్ సోన్ సర్టిఫికేటును పరిశీలించి రైతులకు అందించారు. రైతులు మూడు రకాలుగా ఈ బీమా ప్రీమియం చెల్లించవచ్చునన్నారు. బ్యాంకుల్లో రైతులు రుణం రెన్యువల్ ద్వారా చేసుకోవచ్చునన్నారు, బ్యాంకు రుణం లేని రైతులు కామన్ సర్వీసు సెంటర్ ద్వారా గాని లేదా రైతులు స్వయంగా ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పోర్టల్లో నమోదు చేసుకోవచ్చునన్నారు. రైతులు ప్రీమియం చెల్లించేందుకు వెళ్లేటప్పుడు 1బీ, ఆధార్ కార్డు, బ్యాంకుఖాతా జీరాక్స్, మొబైల్ నెంబరు, అలాగే కౌలు రైతు అయితే సీసీఆర్సీ కార్డు మరియు క్రాప్ సౌన్ సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకెళ్లాలన్నారు. పంటల వారీగా రైతులు చెలించవల్సిన భీమా ప్రీమియం వివరాలు : శనగకు ఎకరాకు రూ.480, మినుముకు రూ.285, పెసరకు రూ.270, నువ్వులు రూ.180, వేరుశనగకు



రూ.480, జొన్నకు రూ.315, పొద్దుతిరుగుడుకు రూ.300, వరికి రూ.630 ప్రీమియం చెల్లించాలని రైతులకు తెలిపారు. అన్ని పంటలకు ప్రీమియం డిసెంబరు 15 తేదీలోపు , వరికి మాత్రం డిసెంబరు 31లోపు ప్రీమియం చెల్లించాలని రైతులకు తెలిపారు.అలాగే రైతులు ఏ పంటకు అయితే ప్రీమియం చెల్లిస్తారో అదే పంట సాగు చేసి ఈ పంట నమోదు ( క్రాప్ బుకింగ్ ) కూడా చేసుకోవాలని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది పవన్ కళ్యాణ్, గోపి, రైతులు పాల్గొన్నారు

# వేమలూరు వంతెనకు మోక్షమెప్పుడో...?

### తీవ్ర ఇబ్బంది పడుతున్న 30 గ్రామాల ప్రజలు - హామీలన్నీ నోటి మాటలకేనా ...?





అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండలం లోని వేమలూరు బ్రిడ్జిపై శుక్రవారం సోమశిల బ్యాక్ వాటర్ మూడు అడుగుల పైన ప్రవాహం వచ్చి చేరడంతో వంతెన పై రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి దీంతో మండలంలోని 12 గ్రామపంచాయతీలలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు ఈ వంతెన పై మరి ముఖ్యంగా వేమలూరు, ముత్తుకూరు, కామసముద్రం, మాడపూరు, మన్యం వారి పల్లి, కమలాకూరు గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు సోమశిల జలాశయం నీటి సామర్థ్యం 78 టీఎంసీలు కాగా ప్రస్తుతం 72.69 టిఎంసిలో శుక్రవారం చేరుకున్నాయి ఈ వంతెనపై నుండే డైలీ పాల వ్యాపారులు ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు ఏఎన్ఎంలు , గ్రామ సేవకులు వ్యాపారులు, రైతులు, డ్వాక్రా మహిళలు, వీరందరూ కూడా వారి వారి కార్యాలయాలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు మండల హెడ్ క్వార్టర్ లో తహసిల్దార్, ఎంపీడీవో, వెలుగు, పోలీస్ స్టేషన్ బ్యాంకు, తదితర కార్యాలయాలన్నీ ఉండడంతో ప్రజలు కార్యాలయాలకు ఆరు కిలోమీటర్ల దూరానికి 45 కిలోమీటర్లు తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి వస్తోందని వాపోతున్నారు అదే కాకుండా ఆరోగ్యం బాగాలేక రిమ్స్ కు , కడప లోని ఏదైనా హాస్పిటల్ కు వెళ్లి డాక్టర్ దగ్గర చూపించుకోవాలన్నా , గర్భవతులు నొప్పులతో ఇబ్బంది పడుతూ చుట్టూ తిరిగి కడప లోని డాక్టర్ వద్దకు వెళ్లాలంటే ప్రాణం పోతుందేమోనని మహిళలు భయపడుతున్నారు , ప్రతి ఒక్కరూ కూడా అరచేతిలో ప్రాణం పెట్టుకుని భయంగా బతుకుతున్నారు నెలల తరబడి వంతెన పై నీరు నిల్వ ఉంచితే పాచి చేరి వంతెన పై నీటిలో నడిచే వెళ్లేటప్పుడు శరీరంపై కాళ్లకు దురదలు లేచి చర్మ సంబంధమైన వ్యాధులు ఎక్కువగా సోకుతున్నాయి మహిళలు, వృద్ధులు, చిన్నారులు ముఖ్యంగా వికలాంగులు ఒంటరిగా నడిచి వెళ్లలేని పరిస్థితి నెలకొంది గతంలో ఎంతోమంది ఈ వంతెన పై కాలు జారిపడి కింద పడిపోయిన సందర్భాలెన్నో ఉన్నాయి రాజకీయ నాయకులు ఎలక్షన్లు వచ్చిన సందర్భాలలో మాత్రం వంతెన నిర్మాణం హామీ ఇస్తున్నారు నెరవేర్చడంలో ఆ హామీని నిలబెట్టుకోలేక పోతున్నారు బద్వేలు ఉప ఎన్నికలు 2021 ఎన్నికల ప్రచార సభలో అప్పటి ముఖ్యమంత్రి వైసిపి రాష్ట్ర అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి 22 కోట్ల రూపాయలతో వంతెన నిర్మాణానికి పనులు చేపడతామని చెప్పారే కానీ ఇప్పటికీ కార్యాచరణ కు నోచుకోలేదు సంవత్సరం కిందట 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో ఇదే నెల డిసెంబర్ లో బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి పల్లె పల్లెకు రితీష్ పేరు తో బద్వేల్ లోని ఏడు మండలాలలో పాదయాత్ర చేసుకుంటూ ఆయా మండలాలలో సమస్యలను తెలుసుకుంటూ అట్లూరు మండలంలోకి పాదయాత్ర ద్వారా వచ్చిన రితేష్ రెడ్డి వేమలూరు లో జరిగిన బహిరంగ సభలో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన 100 రోజులలో వేమలూరు వంతెన నిర్మాణం చేపడతామని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు సార్వత్రిక ఎన్నికలలో గెలిచిన కూటమి ప్రభుత్వం ఆరు నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు వంతెన నిర్మాణం పై ఏ చర్యలు కూడా తీసుకోకపోవడంతో ప్రజలు రాజకీయ నాయకులపై అలాగే ప్రభుత్వం పైన కూడా అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు ఈ బ్రిడ్జి నిర్మాణం ఇప్పట్లో జరిగేటట్లు కనిపించడం లేదని మండల వ్యాప్తంగా ప్రజలు చర్చించుకుంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు ఈ వంతెనపై నీటిలోనే బైక్ లు రాకపోకలు సాగించిన వాహనదారులు ఎన్నో వేల రూపాయలతో ఖర్చు చేసుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు ఆర్థికంగా అంతంతమాత్రం ఉన్న ఎన్నో కుటుంబాలు ఈ వంతెన పైకి నీరు చేరటం వల్ల ఉపాధికి చాలా ఇబ్బందులు పడుతున్నారు ప్రతి సంవత్సరం సోమశిల ప్రాజెక్టుకు నీరు వచ్చినప్పుడల్లా వేమలూరు వంతెనపై నీరు వచ్చి చేరడం వంతెన పూర్తిగా మునగడం లేకుంటే మూడు నాలుగు అడుగులు నీరు రావడం వల్ల మాకు వాహన రాకపోకలు పూర్తిగా నిలిచిపోయే పరిస్థితి ఎదురవుతాందని మేము పడే ఇబ్బందులు ప్రభుత్వానికి, అధికారులకు కనిపించడం లేదని ప్రజలు వాపోతున్నారు ఇప్పటికైనా హై లెవెల్ వంతెన నిర్మాణం చేపట్టాలని ఆరు పంచాయతీల పరిధిలోని ప్రజలు ప్రభుత్వాన్ని , అధికారులను వేడుకుంటున్నారు

# బద్వేల్ పట్టణాన్నీ... కప్పిన పొగ మంచు..!



బద్వేల్, మేజర్‌న్యూస్ : గత కొద్ది రోజులుగా వాతావరణ మార్పుల వల్ల శుక్రవారం బద్వేల్ పట్టణాన్ని పొగ మంచు కప్పు కోవడం వల్ల చూపరులను ఆకర్షించింది. ప్రధాన నగరాలకు వెళ్లేందుకుబద్వేల్ పట్టణం కేంద్ర బిందువు కావడంతో అధిక సంఖ్యలోవాహనాల ద్వారా ప్రయాణికులు పట్టణాలకు ప్రయాణిస్తూ ఉంటారు. అదేవిధంగా కృష్ణపట్నం వెళ్లేందుకు భారీ వాహనాలు వందల సంఖ్యలో ఈ ప్రధాన రహదారి ఉందో ప్రయాణించడంతోపట్టణంలోని చుట్టుప్రక్కల ప్రధాన రహదారులనుపొగ మంచు అధికంగా ఉండడం వల్ల ఎదురుగా వచ్చేవాహనాలు కనపడక వాహనాలు నడిపేందుకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు ఉదయం 8:30 వరకు పొగ మంచు కాలక్రమమైన తగ్గు ముఖం పట్టడంతో ప్రధాన రహదారుల వెంబడి వాహనదారులు ప్రయాణించేందుకు ఇబ్బందికరంగా లేకుండా సజావుగా ప్రయాణాలు కొనసాగించారు.



# నాటి అంబేద్కర్ ఆశయాలే... నేటికీ స్ఫూర్తిదాయకం....!

### పట్టణఅభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు.



బద్వేల్, మేజర్‌న్యూస్.. నాటి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలు నేటి యువతరానివి స్ఫూర్తిదాయకమని మున్సిపాలిటీ పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నానబాల వెంకటేశ్వర్లు తెలిపారు .ఆర్ అంబేద్కర్ గారి డిసెంబర్ 6వ తేదీ 68 వ వర్ధంతి సందర్భముగా శుక్రవారం నెల్లూరు రోడ్ లోని బద్వేల్ పట్టణ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు సందర్భంగా కమిటీ అధ్యక్షులు నానబాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ వ్యాప్తంగా గుర్తించబడ్డ మేధావి అని భారతదేశంలో సర్వ మానవులు సమానత్వంతో జీవించాలని రాజ్యాంగంలో పౌర హక్కులను మానవ హక్కులను ఏర్పాటు చేశారని ఆయన ఆశయాల కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి బద్వేల్ గురుమూర్తి పిచ్చయ్య ఓ ఎస్ వి ప్రసాద్ ఆవాస్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ అన్వర్ భాష వేణుగోపాల్ యాదవ్ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## లింగాల ఎస్సీ కాలనీలో పులి అని ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు



లింగాల,మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని శుక్రవారం ఉదయం ఎస్సీ కాలనీలో పులిని చూసినట్టు బయన్న అనే వ్యక్తి తెలపగా ఈ సమాచారం తెలుసుకున్న తాసిల్దార్ ఈశ్వరయ్య ఫారెస్ట్ ఆఫీసర్లకు తెలుపగా వారు లింగాల ఎస్సీ కాలనీ కి వచ్చి ఆ అడుగుజాడలు గుర్తించి ఇది పులి కాదు ఇది అయినా అడుగుజాడలని వారు గుర్తించినట్టు అటవీ శాఖ అధికారులు మహబూబ్ భాష తెలిపారు. అటవీశాఖ అధికారులు మాట్లాడుతూ మొన్న తాతిరెడ్డి పల్లె గ్రామంలో కూడా పులి అని ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని అది పులి కాదు మునుగుపిల్లి అని వారు తెలిపారు. అలాగే ఇది కూడా పులి కాదు ఈ అడుగుజాడలు అయినాగా గుర్తించినట్టు వారు తెలిపారు.ఎవరు కూడా ఇలాంటివి చూసి భయభ్రాంతులకు గురి కావద్దు ఈ ప్రాంతంలో పులులు అనేటివి ఎక్కడ కూడా లేవు అని వారు తేల్చి చెప్పారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి



గోపవరం, మేజర్‌న్యూస్ ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి పురస్కరించుకొని బద్వేల్ పట్టణం నెల్లూరు రోడ్ లోని అంబేద్కర్ విగ్రహానికి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మాదిగ ఉద్యోగుల సమాఖ్య, దళిత సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది . ఉద్యోగుల సమాఖ్య తరపున బద్వేల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎర్రపల్లి ఓబయ్య మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారత జాతి బహుజనల ముద్దుబిడ్డ, మానవతావాది నిరాడంబరుడు, వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటసుబ్బయ్య, జాల గురయ్య, చిన్న బాబు, ప్రసాద్, ఓసూరి భాస్కర్, తలారి రత్నం, సగిలి బాలయ్య, రంగనాయకులు శ్రీనివాసులు పాల్గొనడం జరిగినది.

## మదర్ థెరిస్సా సేవరత్న అవార్డు



కమలాపురం, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం పురస్కరించుకున్న సందర్భంగా కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని రెడ్డి నగర్ లో ఉండే బ్లేస్డ్ బ్రెయిన్ అనాధాశ్రమంలో మదర్ థెరిస్సా ఫౌండేషన్ వారు నిర్వహించిన “”అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవంసందర్భంగా నిస్వార్థంగా సేవా కార్యక్రమాలు చేస్తున్న సేవా మూర్తులను గుర్తించి వారిని సన్మానించడం జరిగింది. అందులో భాగంగా కమలాపురం మండలానికి చెందిన అభి చారిటబుల్ ట్రస్ట్ “ వారు చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి అభిచారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్ విజయబాబుకు అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం సందర్భంగా ప్రముఖులు ‘ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషన్ చైర్మన్ ‘చిత్త.విజయ్ ప్రతాప్ రెడ్డి ‘ కాస్ అధ్యక్షులు, మదర్ థెరిస్సా ఫౌండేషన్ వ్యవస్థాపకులచిత్తా.రవి ప్రకాష్ రెడ్డి చిత్తా. గిరి ప్రణీత్ రెడ్డి వివేకానంద ఫౌండేషన్ రామక్రిష్ణ రెడ్డి చేతుల మీదుగా“మదర్ థెరిస్సా సేవా రత్న” అవార్డు అందుకున్నారు.

# చిరస్మరణీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

బ్రహ్మంగారి మఠం, మేజర్ న్యూస్ : ప్రపంచ మేధావి నవభారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 68 వ వర్ధంతిని పురస్కరించుకొని బ్రహ్మంగారి మఠం మండల వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖలలో పాఠశాలలో కళాశాలలో వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. స్థానిక ప్రభుత్వ కార్యాలయాల ఆవరణంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి విగ్రహ కమిటీ సభ్యులు ముండ్లపాటి చంద్ర శేఖర్,కలివేల రవి బాబు,ఎమ్మార్పీఎస్ నాయకులు చంద్రయుడు,నారాయణ,చలపతి, జగజీవన్ రావ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంగముని రెడ్డి,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలలో కళాశాల ప్రిన్సిపాల్ హరి అధ్యక్షతన 68వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు,ఎస్ఎఫ్ఐ కార్యవర్గ సభ్యులు గండి సునీల్ కుమార్ విద్యార్థులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు వైసీపీ నాయకులు జోగయ్య, సుబ్బరాజ అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ భారతదేశ గొప్ప విద్యావేత్త మానవతావాది ప్రపంచ యుగపురుషుడు బాబా సాహెబ్ అంబేద్కర్ చిరస్మరణీయుడని ఆయనకు వర్ధంతి ఉంటుంది కానీ వారు ఎప్పుడు కోట్లాది



బహుజనుల గుండెల్లో రాజ్యాంగ రూపంలో బ్రతికే ఉంటాడని వారు భారతదేశానికి చేసిన సేవ చిరస్మరణీయమని సామాజిక న్యాయం అంబేద్కర్ సిద్ధాంతమని అన్ని వర్గాల అభివృద్ధి వారి ధ్యేయమని అందుకే ప్రపంచ దేశాలన్నీ కూడా తిరిగి మనకు విలువైన రాజ్యాంగాన్ని అందించాలని అటువంటి మహనీయుల ఆశయ సాధనాలకు ప్రతి పౌరుడు కృషి చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంటోనీ,హరి, పాల్గొన్నారు.

# నారాయణ రెసిడెన్షియల్ పాఠశాలలో ఘనంగా ప్రారంభించిన ఎంఓసి గ్రాండ్ ఫైనల్ -సీజన్ 5

కడప, మేజర్‌న్యూస్ : చక్కగా మధురంగా మాట్లాడడం సద్గుణవంతుని లక్షణం మధురమైన మాటలతో ఎవరినైనా ఆకట్టుకోవచ్చు, అందుకే మాటే మంత్రము పెద్దలు అన్నారు. ఈ ఉపన్యాస కళను అభివృద్ధిపరిచే క్రమంలో కడప నారాయణ రెసిడెన్షియల్ పాఠశాల కృష్ణాపురం నందు, మాస్టర్ ఒరేటర్ గ్రాండ్ ఫైనల్ సీజన్ -5 కార్యక్రమమును అత్యంత అట్టహాసముతో ఆనంద ఉత్సాహాలతో, అతిరథ మహారధులైన ఆర్ది హెడ్స్ నరేష్ సర్ రూప్ కోస్ మేడం భారతి, కడప జిల్లా ఏజీఎంలు శ్రీనివాసులు, చెన్నకేశవరాజు, నజీర్, శంకర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, అలాగే కడప జిల్లా ప్రిన్సిపల్స్, ఆర్ఐ లు రామకృష్ణ శర్మ, మల్లికార్జున గురువారం ప్రారంభించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డిఓ జాన్ ఎర్విన్ (డిప్యూటీ కలెక్టర్) హాజరై మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యార్థిదశ నుండే మధురమైన మాట తీరును అలవర్చుకోవాలని, ప్రియభాషణం కలిగి ఉండాలని, పెద్దలను తల్లిదండ్రులని గౌరవించడం, చక్కని ఎదుగుదలకు కారణమవుతాయని తెలియజేశారు. మన మాట తీరు మన వ్యక్తిత్వాన్ని తెలియజేస్తుంది. ఎందరిలో ఉన్న మన మాటతీరే మనల్ని ముందుంచేలా చేస్తుందని, తెలుపుతూ విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం ఏజీఎం శ్రీనివాసులు మాట్లాడుతూ మాట నేర్పు మనిషికి దేవుడు ఇచ్చిన వరమని, ఆ కలను అందిపుచ్చుకొని ఎన్నో ఘనవిజయాలు సాధించవచ్చని, మనిషి మాట తీరే గొప్ప విజయానికి కారణమని తెలుపుతూ



విద్యార్థిని విద్యార్థులంతా చక్కని విద్యతో క్రమశిక్షణతో మెలిగి మంచి విద్యా ఉన్నతిని పొందాలని హృదయపూర్వకంగా ఆశీర్వదించారు. అలాగే ఫైనల్ కు చేరిన విద్యార్థిని విద్యార్థులను ఆశీర్వదిం చారు.ఈ కార్యక్రమంలో జడ్జిలుగా శ్రీజాన్ శ్రీమతి శిల్ప కడప జిల్లా కోఆర్డినేటర్లు సంపత్ వినోద్ కుమార్, ఎట పుత్త రెడ్డయ్య రెడ్డి, భార్గవ రెడ్డి అద్వితీయంగా నడిపించిన సాఫ్ట్ స్కిల్ డిపార్ట్మెంట్ వారు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాల మధ్య ఆనందోత్సాహాలతో ఒక మరుపురాని అద్వితీయ ఘట్టంగా ముగించారు..

# ఏపీ మాల మహానాడు కడప జిల్లా అధ్యక్షులుగా చెంచుల డేవిడ్ సత్యరాజును ఏకగ్రీవం ఎన్నిక

కడప, మేజర్‌న్యూస్ : ఏపీ రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు జాకట విజయ్ శేఖర్ కడప అర్%ం%బి చెంచుల డేవిడ్ సత్యరాజును కడప జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా నియమించడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు జాకట విజయ్ శేఖర్ తెలిపారు. అలాగే పాలెం సంజీవయ్యను గౌరవ అధ్యక్షులుగా నియమించడం జరిగిందన్నారు వీరు ఇరువురికి కృతజ్ఞతలు తెలిపి, శాలువాలతో సత్కరించి పూలమాలు వేయడం జరిగింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కడప కలెక్టరేట్లోపూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం రాష్ట్ర అధ్యక్షులు జాకట విజయ శేఖర్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీ వేసి సంఘాన్ని బలోపేతం చేసి ఎస్సీ వర్గీకరణను ఎదుర్కొనే దిశగా మనం పోరాడాలని తెలపడం జరిగింది మరి అదే విధంగా మాలలు దోచుకుంటున్నారు అన్న పదం ఏ విధంగా వర్తిస్తుంది మేమేమన్నా మీ పిల్లలు చదువుకునే చదువుకు అడ్డుపడుతున్నామా లేకుంటే విద్య చెప్పే అధ్యాపకులు మాలలకు ఏమన్నా ప్రత్యేకంగా చెబుతున్నారా అని ప్రశ్నించారు అంతేకాకుండా మాలలు మనువాదులు అన్న పదాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఇక రాబోవు రోజుల్లో మాల సత్తా చూస్తారని ఎస్సీ వర్గీకరణ ఖచ్చితంగా తిప్పి కొడతామని ఈ సందర్భంగా హెచ్చరించడంజరిగినది. జిల్లా అధ్యక్షునిగా చెంచు ల డేవిడ్ సత్తిరాజు మాట్లాడుతూ మా సంఘం కు చేసిన సేవలను గుర్తించి నా మీద నమ్మకంతో నాకు ఈ పదవి ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షులు జాకట విజయ శేఖర్ కు




కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం జమ్మలమడుగు తాలూకా యూత్ అధ్యక్షులు జె.దీపక్, బీసీ నాయకులు భాస్కర్,జయరాజు,మల్లికార్జున,కానాల సతీష్ కుమార్,గంగాదేవి,ఉమాదేవి,లక్ష్మీదేవి,గంగ,బత్తల ప్రవీణ్ కుమార్,ఎల్లయ్య, సంతోష్, జ్యోతి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.